

Omar Khayyam



Duvvuri Rami Reddy

# THE TAVERN




Dr. Lanka Siva Rama Prasad

World Literature Series - 31



## దువ్వూరి రామిరెడ్డి

విరచిత

# పానశాల




# THE TAVERN

## Dr. Lanka Siva Rama Prasad

# దువ్వూరి రామిరెడ్డి

విరచిత

# 'పానశాల'

# THE TAVERN

స్వేచ్ఛానువాదం

**Dr. Lanka Siva Rama Prasad**

---

June 2016

All rights reserved

Copyright @ 2016

by **Dr. Lanka Siva Rama Prasad**
Head of the Department
Cardiothoracic & Vascular Surgery
**Prathima Institute of Medical Sciences**
Nagunur Road, Karimnagar - 505 417, Telangana.

Published by:

**Dr. Lanka Siva Rama Prasad**
**Srijana Lokam / Writer's Corner**
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 8897849442
Email: lankasrprasad@gmail.com
**www.anuvaadham.com**

Distributed by-
All leading book centers
Visalandhra Publishing House
Navodaya Publishing House

**E-book: www.kinige.com**

**LIMITED EDITION ONLY**

Printed at :

**Vasavi Printers**
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364



# ఉమర్ ఖయ్యాం
## (Omar Khayyam)

**Omar Khayyám** ; born **Ghiyath ad-Din Abu'l-Fath Umar ibn Ibrahim al-Khayyam Nishapuri** (18 May 1048–4 December 1131), was a Persian mathematician, astronomer, philosopher and poet, who is widely considered to be one of the most influential scientists of the middle ages. He wrote numerous treatises on mechanics, geography, mineralogy and astronomy.

***The Rubáiyát of Omar Khayyám*** (Persian) is the title that Edward FitzGerald gave to his translation of a selection of poems, originally written in Persian and numbering about a thousand, attributed to Omar Khayyam (1048–1131), a ,mathematician, and A ruba'i is a two-line stanza with two parts (or) per line, hence the word *rubáiyát* (derived from the Arabic language root for "four"), meaning "quatrains".

**Rubai** (Persian) is a poem, or verse of a poem, consisting of four lines. It refers specifically to a Persian quatrain, or its derivative form in English and other languages. The plural form of the word, *rubaiyat*, often anglicised as *rubaiyat*, is used for a collection of such quatrains. There are a number of possible rhyme schemes to the rubaiyat form, e.g. AABA, AAAA. In Persian verse, the ruba'i is usually written as a four-line (or two-couplet) poem, with rhymes at the middle and end of each line.

ఉమర్ ఖయ్యాం (ఒమర్ ఖయ్యాం–Omar Khayyam - Ghiyath ad din Abul Fat, Umar ibn Ibrahim al Khayyam Nishapuri) (18-5-1048 to 4-12-1131) పర్షియన్ గణిత శాస్త్రవేత్త, ఖగోళ శాస్త్రజ్ఞుడు, వేదాంతి, కవి.

మధ్యయుగంలో (5th to 15th Century) [రోమన్ సామ్రాజ్య పతనానంతరం (Antiquity, Medieval, Modern) నుంచి పునరుజ్జీవన (Renaissance) యుగం, Age of Discovery వరకు అయిదు, పదిహేను శతాబ్దాల మధ్య కాలం] శాస్త్ర

వికాసానికి పాటుపడిన వారిలో ముఖ్యుడిగా, ఇస్లామిక్ స్వర్ణయుగంలో ముఖ్యుడిగా పరిగణించబడినాడు. Mechanics, Geography, Mineralogy, Astronomy లలో అనేక సిద్ధాంత గ్రంథాలు వ్రాసి ప్రసిద్ధికెక్కినాడు.

ఒకప్పటి పర్షియా, నేటి ఈశాన్య ఇరాన్‌లోని నిషాపూర్‌లో జన్మించినాడు. సమర్‌ఖండ్‌లో (బాల్క్-ఆఫ్ఘనిస్తాన్) విద్యాభ్యాసానంతరం, 'బుఖారా'లో స్థిరపడినాడు.

రుబాయత్- (రుబాయె-దో బాతె, రెండు మాటలు, నాలుగు ముక్కలు). దాదాపు వేయి రుబాయతులను ఉమర్ ఖయ్యాం వ్రాసాడంటారు. రుబా అంటే నాల్గవవంతు. రుబాయి- నాలుగు ముక్కలు. Four Lines (Quartains). రుబాయిల సంకలనం రుబాయత్.

Thomas Hyde తొలుదొల్త వెలుగులోకి తెచ్చినా, Edward FitzGerald (1809-1883) అనువాదం ప్రపంచ ప్రసిద్ధికెక్కింది.

ఉమర్ ఖయ్యాంను కొందరు సూఫీ వేదాంతిగా, మహమ్మదు ప్రవక్త అనుయాయుడిగా భావిస్తే మరికొందరు అతడిని హేతువాదిగా తలపోసినారు. సూఫీ సంప్రదాయాన్ని అనుసరించి కవిత్వాన్ని వ్రాసిన వారిలో ఉమర్ ఖయ్యాం (1048-1131); ఫరీదుద్దీన్ అత్తర్ (1110-1221) (పక్షులసభ); జలాలుద్దీన్ రూమి (1207-1273) (మస్నవి) ముఖ్యులు.



**Rubai**



**ఉమర్ ఖయ్యాం**



**దువ్వూరి రామిరెడ్డి**










# దువ్వూరి రామిరెడ్డి
## (1895 - 1947)

'కవికోకిల' దువ్వూరి రామిరెడ్డి వ్యవసాయదారుల కుటుంబంలో నెల్లూరు పట్టణంలో జన్మించినాడు.

1918లో వనకుమారి, 1919లో కృషీవలుడుతో ప్రారంభమయిన రామిరెడ్డి కవితావైదుష్యం– 'పానశాల' – ఉమర్ ఖయ్యాం రుబాయత్‌లతో శిఖరాన్నంటింది. పానశాల (1935), పలితకేశము (1944), నలజారమ్మ, స్వతంత్ర రథం, అగ్ని ప్రవేశము అతడి ముఖ్య రచనలు. తన భార్య మరణానంతరం వ్రాసిన స్మృతిగీతం ఎంతో భావుకత కలిగినది.

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అడుగుబెట్టి పాటలు, సంభాషణలు వ్రాసినాడు. బాలాజి (1939)–సంభాషణలు, నలదౌత్యం (1939)–పాటలు వ్రాసినాడు.

సంస్కృతం, అరబిక్ భాషల నుండి అనువాద రచనలు, ఖండ కావ్యాలు, 'హైదరాబాద్ పర్యటన' అనే యాత్రా గ్రంథాన్ని రచించినాడు.

ఆంధ్ర మహా పరిషత్, విజయవాడ వారు 1929లో దువ్వూరి రామిరెడ్డి గారికి 'కవికోకిల' అనే బిరుదునిచ్చి సత్కరించినారు. రామిరెడ్డి గారి రచనలలో 'పానశాల' ఎంతో ప్రసిద్ధికెక్కినది.

'అంతము లేని భువనమంత పురాతన పాంథశాల'– లాంటి పద్యాలు ఆనాడు ఆబాలగోపాలం నోటిలో ఆడుతుండేవి, నా చిన్ననాటి రోజుల్లో.

1927 సెప్టెంబరు నెలలో ప్రారంభించిన పానశాలలోని కొన్ని పద్యాలు 'భారతి' పత్రికలో ప్రచురింపబడినవి.

తాను చదివిన పుస్తకంలో 692 రుబాయీలున్నవని, ఎక్కువ పద్యాలలో ఒకేరకమైన భావముండుట చేత వాటిని తగ్గించి 125 పద్యాల సంపుటిగా, కొంత స్వతంత్ర భావవ్యక్తీకరణంతో ఆంధ్రీకరించానని దువ్వూరి రామిరెడ్డి గారు వ్రాసినారు.

**తెలుగుందోటల పచ్చనీళ్ల ననురక్తిం బానశాల ప్రతి**
**ష్ఠలు గావించి ఖయాము కావ్యరస భాండంబుల్, గులాబీలు, బు**
**ల్బులి పిట్టల్, మధుపాన పాత్రికలు సొంపుల్ గొల్పు సాఖియు, భూ**
**తల నాకం బొనరింప నిల్పి రసికాంధ్ర ప్రీతి గావించితిన్**

అని కవి దువ్వూరి రామిరెడ్డి గారు 10-8-1934 న పెమ్మారెడ్డిపాళెము నుండి ప్రకటించినారు.

**Duvvuri Ramireddy** (1895–1947) was an eminent Telugu poet. He was born in a farmers family in Nellore district of Andhra Pradesh. He won many laurels including the title *Kavikokila* in 1929 by the Andhra Maha Parishad, Vijayawada. RamiReddy wrote , Kandakavyas and also translated romantic poetry from Sanskrit and Arabic. Besides he provided Lyrics and Dialogues to Telugu films. He also wrote "Hyderabad Paryatana" in Telugu language.

## Literary works

Duvvuri Ramireddy started his literary career with his 1918 poetry *Vanakumari*. *Krishivaludu* (*The Tiller of the Land*) followed it in 1919. His well known work *Paanasala* the translation of *The Rubáiyát of Omar Khayyám*, was published in 1935. His other works include *Palitakesamu* (1944), *Nalajaramma*, *Swatantra Radham* and *Agnipravesamu*. He also wrote and elegy on the death of his wife expressing his inconsolable grief.

Duvvuri has also worked in Telugu film industry as lyricist and dialogue writer. He provided dialogues to movies like *Balaji* (1939, remade 1960 as  with dialogue by Aathreya). He also provided lyrics to 1939 movie *Nala Doutyamu*.

**(Wiki Notes)**

# పానశాల

**1**

లెమ్మో యీ మదిరాతపస్వి, దిశలాలేఖ్యంబుగా మాఱెఁ; బా
త్రమ్ము\న్ నింపుము గోస్తనీరసమున\న్ రాగోదయశ్రీలు పైఁ
గ్రమ్ము\న్ జీవితభాజనంబు పరిపూర్ణంబౌటకు\న్ మున్నె; కా
లమ్మానన్న రవంబు వింటి మధుశాల\న్ మొన్న లేఁబ్రొద్దున\న్.

**2**

అరుణుఁడు యామినీవిభవమంతయు గెల్చి జయాంకమట్లు క
ర్బూర రమణీయ కేతనముఁ బూర్వదిశం బయికెత్తె లెమ్ము; ని
ద్దురవిడి తమ్మిపూవులటు తొంగలిఱెప్పల నెత్తిచూడు; నీ
వెఱుఁగవొ తొయ్యలీ చిరము నియ్యలఁగన్నులుమూయు కట్టడ\న్.

**3**

పారదమట్లు జీవితము పట్టిన నిల్వదు; శీఘ్రగామి; ద్రా
క్షారస మిమ్ము, తాపమునఁ గందెను చిత్తము; జాగరూక సం
చారము నిద్రదొలతు వశంబయి రూపఱు; యౌవనంపుటం
గారము నీటఁ జల్లవడు; గన్నుల నెత్తుము, లెమ్ము నెచ్చెలీ.

**4**

పొలములపూలగాలి వలపుల్ కలఁబోయుచువీచె; గాజు గి
న్నెలఁ జిఱుచేదుపానకమునింపుము; నశ్వరమైన ఈస్థితిం,
దెలియుమ యీక్షణం బెరవుదెచ్చిన సొమ్మని; జాఱఁబుచ్చినం
గలికి, మఱెప్పుడిట్టితఱి క్రమ్మఱరాదు; నిజమ్ము; నమ్ముమా!

**5**

కనుగొమ్మా నినుబోలె రాగవతియై కాంతిల్లెఁ పూర్వాశ, మో
మున నీలాలక రేఖలొత్తుచు, నిశాభుక్తావశేషాసవం
బును సీసాలకు నింపి యొక్కసరకంబు\న్ ముంచియుందిమ్ము; ద
క్కని యారేపటి మాటలేటి కనుభోగ్యంబైన నేఁడుండఁగ\న్.

# THE TAVERN
## (PANA SALA)

**1**

Surge, o vinum amans! Wake up, o wine lover! Come and fill the jar,
With grape wine; See! So Picturesque all directions near and far,
-" Time overtakes, before you fill the life-pot with desires of Amor "-
Said a voice, yesterday morning, in a wine-house, with door ajar.

**2**

As though Aurora won the fight over the star studded night
And hoisted her victory crimson flag in the direction East white,
Awake; lift your eyelids like the tender lovely lotuses bright
And you know, how a girl in love half-closes her eyes but slight.

**3**

Life is a quick stream of Mercury; you cannot hold it long in your hand,
Pour me a glass of your best wine; in turmoil is my mind; understand
Wakefulness dies conquered by rich sleep; the embers of youth demand
The waters of life; my dear, open your eyes and raise, in grace grand

**4**

Blown are the flower scented winds all over the fields, dear,
This state is transient; Fill the glasses with drink, sweet and bitter,
This moment is a rented tent, flees with the wind severe
Never comes back again; believe me this is the truth, wherever!

**5**

See! The bright East is gleaming white, on its face spread locks black,
Dear! Fill the bottles with the leftover drinks of yester night, quick
Draw me a glass of wine, why bother about tomorrow and its talk
When you have a rich today at hand, enjoy it in full tide and break.

**6**

తరుణార్కుండు సువర్ణవాగురులచేతం బాదుషాహ్ దివం
భర హర్మ్యోపరి గర్భగేళ శిఖరవ్రాతంబు బంధించె; వా
సర కైఖుస్రువు రక్తిమాసవము నాశాపాత్రఁ బూరించె; ని
త్తఱి ఘోషించె మునాదియెల్లరకుఁ బ్రాతఃపానగూఢార్థముల్. 6

**7**

విరియు గులాబిపూలు తన ప్రేయసులౌట మొగంబు లన్యులె
వ్వరుఁ గనరంచుఁ జిన్కు వలిపంపు ముసుంగుల దాచె మేఘుఁ; డా
విరిగొను కెంపుపానకము వేగమ గిన్నెలనింపు; జీవితాం
బరమున నొక్కతార గనుమూసెను లెమ్మనికూయుఁ బల్గులు\న్. 7

**8**

చేవల్ చచ్చిన కోరికల్ మరల నుజ్జీవింప నవ్యాబ్దశో
భావాల్లభ్యము వచ్చె; భోగులకు సేవ్యంబయ్యెఁ గుల్యాజల
స్రావంబుల్ వను; లొత్తెఁ గొమ్మలను మూసాశ్వేతహస్తప్రభల్;
ఈ విశ్వంభర క్రీస్తుమార్పులఁ బునర్జృంభించె నాఁ గాంతిలు\న్. 8

**9**

చెలియ, గులాబిమోముపయిఁ జిందె నుగాదిహిమాంబుశీకరం
బులు; ప్రమదాంఘ్రి చిహ్నములు పొల్చె హృదంతర శాద్వలంబునం;
దలఁచెదవేల నిన్నటివెతల్; మఱి నేఁడు ముదంబుగూర్పు, ర
మ్మెలమిని బచ్చబైల సెలయేటితటాలఁ బచారు సేయగ\న్. 9

**10**

ఎఱుఁగవె కాలవల్లి మనయిద్దఱి మృత్యువు లల్లుఁగొయ్యగాఁ
బెరుగు; గుడారమౌను మనవేడ్కకు నీభువనంబు; జంటగాఁ
గరముల వారుణీభరిత కాంచనపాత్రిక లందికొన్న న
ద్దిర! మనచేతఁ జిక్కువడదే చిరకాలపుసత్య మంగనా! 10

**6**

Young sun with his golden threaded net captured tight
The mighty king's palace high towers and to have day light
Khusro filled the glass with red wine dazzling bright,
Thought everybody, in the light of morning bout delight.

**7**

All the blooming roses are my beloved ones, saying that, once
The jealous cloud poured screens of rain to hide their countenance
O dear! Fill the glass with bubbling ruby wine; one star since
Then closed its eyes in demise or surprise, in the sky of life, perchance

**8**

Long died desires born again, and the New Year bloom
Arrived in pomp; people revelled in rosewater drinks boom.
Like Moses white-hands the woods groomed their branches abloom,
In the direction of Christ, this earth got revived with light loom .

**9**

My beloved one! The new-year mist did settle over the rose face.
In the heart's sod, one can see the footsteps of an young lady grace
Why bother about the yesterday's pains, ride well today's joy race,
Come! Let us walk along the river banks and green fields at brace.

**10**

Know that this Time becomes our grave
This Universe is our tent to enjoy and rave
So let's hold the golden wine jars together, crave
To capture the ancient truth, my dear, and save!

## 11

చెలులను బంధులన్ మధుర శీధువు నామనితోఁట వీడి యూ
హాలు నెగఁబ్రాకఁజాలని రహస్యపుఁ జోటికిఁ బోదువీవు; నేఁ
బలికెదఁ దెల్పరాని యొకభావము; సంధ్యలఁ దూలి రాలు పూ
వులు కృశియించుఁగాని విరఁబూయవుక్రమ్మఱ; నమ్ముమో సఖీ!

## 12

కాల మహర్నిశంబనెడు కత్తెరతో భవ దాయురంబర
శ్రీల హరించు; మోముపయిఁజిల్కును దుమ్ముదుమార; మేలొకో
జాలిపడంగ? నీక్షణము సంతసమందుము; నీవువోదు; వీ
రేలుఁ బవళ్లు మున్నటు చరించు నిరంతర మండలాకృతిన్.

## 13

ఆమని లేఁతమబ్బులు ప్రియంబుగ రాగవతీకపోలముల్
తేమగిలంగఁ దుంపురిలు తియ్యనివేళల లేచిరమ్ము చా
నా, మధురాసవంబుఁ దమినానఁగ; నేఁడు విహారభూమి శో
భామయమైన యూగఱిక పచ్చగిలుంగద రేపు నీపయిన్!

## 14

అల బహరామగోరి మధువానిన సుందర భోగమందిరం
బుల మృగరాజు నేఁడు భయమున్విడి క్రుమ్మరు; జంబుకంబు పి
ల్లలఁగను; వన్యరాసభములన్ మృగయారతిఁ బట్టినట్టి భూ
తలపతి గోరి పట్టువడెఁ దానొకగోరి, నెఱుంగుదే చెలీ!

## 15

అయయో! యెందఱి మానవోత్తముల కంఠాంకూరముల్ ద్రుంచె ని
ర్దయమౌ కాలము; యౌవనంబు, తనుసౌందర్యంబు లావణ్య, మ
వ్యయమై నిల్చెనె? యెన్ని యెన్ని కసుగాయల్ రాల నీనేల; నా
రయలేదో విరఁబూయకే యురలి వ్యర్థంబైన లేమొగ్గలన్.

**11**

Why dear! Go to a secret place beyond the boundaries of imagination hues,
Leaving the friends, relatives, the wine drawn from the sweet sugarcane juice,
And the garden of spring; Let me tell you my thought; the flowers in the throes
Of twilight zone wilt but not bloom again, believe me, O my girl in deep blues!

**12**

Time, a scissors called day and night, cut your cloth of life sans emotion
Sprinkles dust and rubble on your face without a glint of compassion
So enjoy this moment; even you leave this world, nothing alters its motion
The cycle of day and night continue without any change or commotion.

**13**

The early clouds of spring when they touch the cheeks of the blue sky
Moistens them ruby red, Come hither dear, these sweet hours go fly;
Let my thirst quenched by the sweet wine, who knows this fabulous shy
Grassland looks green today, shall be shining morrow over me serene and dry.

**14**

Where once the great Bah-ram enjoyed his festivities and feast
There now roam fierce lions with fear least, vixen breeds its beast;
The king who hunted the wild elephants got hunted by the time priest
And sleeps in his tomb without pomp and measure of uncertain heist

**15**

Alas! How many mighty human necks were severed dozen a dime
By the unkind cut of the time prompt; youth, beauty, grace sublime
All spent force; how many fruits dropped dead during their prime?
How many flower buds did go waste, count, before their bloom time?

## 16

నీవూ నేనును తారతమ్య మిహమందేగాని భూగర్భ ర
త్నావాసంబున లేదు; దుర్జనుఁడు పుణ్యాత్ముండు భిక్షార్థియు\న్
శ్రీవాల్లభ్య ధురంధరుండు నొకటే శ్రేణి\న్ సుఖాసీనులై
యావిందు\న్ భుజియింతు; రంతఁ గనలేమా మృత్తిక\న్ భేదముల్.

## 17

కాలిడినంత గ్రుచ్చుకొనుకంటకముల్ ప్రియురాలిమోమున\న్
వ్రేలిన ముద్దుముంగురులో! బిత్తరికన్బొమ లౌనొయెమొ! రా
జాలయ భగ్నగోళశిఖరావళిఁ గన్నుల గట్టు నిష్టకా
మాలలు పూర్వభూభుజుల మస్తములౌనొ! వజీరు వ్రేళులో!

## 18

జలజల మంజులార్భటుల జాల్కొను నీ సెలయేటికోవల\న్
మొలచిన లేతపచ్చికల మోటుగఁ గాలిడఁబోకు, దేవదూ
తల రుచిరాధర ప్రకృతిఁ దాల్చెనొ! సుందర మందగామినీ
లలిత శరీరమృత్కణములం జిగిరించెనొ యేమొ కోమలీ!

## 19

పొలమున నేత్రపర్వముగఁ బూచిన రాగవతీ సుమంబు శో
భల విలసిల్లెఁ బూర్వనరపాలుర రక్తకణాలనుండి; యే
చెలియ నిగారపుం దళుకు చెక్కులనేలిన పుట్టుమచ్చపై
వెలసెనో నీలకాంత కనువిందొనరించును బూలరెమ్మల\న్.

## 20

గతము గతంబె, యెన్నటికి కన్నులఁగట్టదు; సంశయాంధ సం
వృతము భవిష్యదర్థము; వివేకవతీ, యొక వర్తమానమే
సతత మవశ్యభోగ్యమగు సంపద; రమ్ము విషాదపాత్ర కీ
మతమునఁ దావులేదు; క్షణమాత్ర వహింపుము పానపాత్రిక\న్.

## 16

You and me the difference you find only in this world
Never in that nether world; saint and savage old
Beggar and big rich noble, sit in the same line untold
Eat the dust in that feast of no distinct clay, behold!

## 17

The locks that dance on her dazzling face, Are they the tacks incessant
That hurt the feet grace? Her eye brows why are they inconsistent?
The broken spherical towers, are they the heads of the kings' non content
Of the yester years or the marauding fingers of the vizier resilient?

## 18

The melodious rumblings of the streams that run in sway
Do not tread harsh on the light green grass of its banks clay
Nature donned the beautiful lips of angels in the flowers gay
The elegant tender slow moving earth particles reborn as them to play.

## 19

How beautiful and crimson the roses in this garden clothe
Might be some bleeding king was buried here underneath.
Those blue bells look gregarious and gorgeous breathe
Like the beauty spot on her radiant moon face bequeath.

## 20

Past is past, dear, cannot be seen by the mortal vision,
Future is uncertain and full of doubt and suspicion,
Present is the only choice to enjoy without derision,
No place here for melancholy, fill my glass, no interruption.

## 21

పాఱెడువాఁగు నీరమటు, పైఁబయి వీఁచు నెడారిగాలి నా
జాఱె మఱొక్కరోజు వరుస\న్ మనయిద్దఱి జీవితంబుల\న్;
ఊరుపు మేననుండువఱ కుమ్మలికంగొన, రూపహీనమై
యారయరాని 'రేపు' నకు, నంతమునొందిన 'నిన్న' కు\న్ సఖీ.

## 22

పరిశుష్కంబగు జీవనంబు రస సంపన్నంబు గావించు ని
ర్ఝర పానీయము వారుణీరసముఁ బాత్రన్నింపి యందిమ్ము యా
తురదీఱం జవిగొందు; జీవితము వాతూలంబులో దివ్వె! చె
చ్చెఱఁ గానిమ్ము; గతించుఁబ్రాయమదిగో శీఘ్రంబుగం బ్రేయసీ.

## 23

సమశీతోష్ణత హాయినించె; సుఖసంస్పర్శంబుగ\న్ గంధవా
హము వీతెంచె; గులాబితోఁటపయి సాయంకాలచిత్రాబ్జముల్
ప్రమదాశ్రుల్ చిలికించె; బుల్బులియు 'నీరక్తాస్యముల్ ద్రాక్షసా
రమునం గెంపిలఁ జేయుఁ' డంచుఁ జవులూరంబల్కె రోజాలకు\న్.

## 24

నలుదిక్కుల్ కమనీయచంద్రికల సుస్నాతంబులై దోఁచెఁ; జి
త్తలతాంతంబును బూచె; ద్రాక్షరసపాత్రం జేతికందిమ్ము యో
లలనా, వింటిని కాలసూక్తి; ఫలమెల్లంగాల్చు నిర్ఘాతచం
చలయౌ మృత్యువు ధాన్యశాలకిపుడే సంధించె నంగారము\న్.

## 25

ఈమధుమాసశర్వరుల నిందుశిలా రమణీయవేదిఁ గాం
తామణిఁ గూడి రాగవతినా వహియింపుము పానపాత్ర నా
రామమునందు; నీ వెఱుఁగరాక లయింతు; వనాదికాల హిం
సా మలినప్రవృత్తి మధుసారమునం గడుగంగఁ జెల్లదే?

**21**

Like the flowing water in a stream, some dry wind in a desert
Another day passed without much ado in a row spurt into dirt
As long as life stays in our bodies, my consort, let us enjoy the concert
Why bother about the shapeless tomorrow and the dead yesterday's hurt?

**22**

This life is a lamp in the whirl-wind and perishes fast;
Hand over me, Quick! A glassful of that sweet wine blast
Enough for me to revive my sagging spirit in a desert vast;
It is the panacea for the withered life; it is my resort last,

**23**

It is delightful time; with pleasurable sweet scents of heaven
Descended with the evening winds upon the lovely rose garden
Rained tears of joy; the Bulbul bird sang to the roses in jubilation
About their rose lips as though reddened with pure red ruby wine

**24**

Moonlight filled the world in all directions, the beautiful mind vine
In full bloom rained smiles; Kindly hand over that flask of sweet wine;
O dear, I heard the timeless anecdote that death burns the entire fine
Fruits of labour, it has thrown the burning cinders into the stack of grain

**25**

In this bonbon season, in the palace of moonstone
Enjoy the time with your beloved with a glass of wine benign,
Time does pass away without your notice; the brutish nature of olden
Days does disintegrate, my dear, in the delight of relishing this sweet wine.

**26**

జిలిబిలి కమ్మగప్పురపుఁ జిన్నెల వెన్నెలగుత్తి తావులం
జిలుకుచుఁ జైత్రయామవతి చీరచెఱంగునఁ బూఁతపూచె; నె
చ్చెలి, యిటువంటికాలమిఁకఁ జిక్కదు; భోగ్యము మద్య; మెన్ని ల
క్షల సమ లీనిశాప్రియుఁడు కాంతిలునో మన గోరిమిట్టల\న్.

**27**

జీవితసార్థవాహము విచిత్రగతిం బయనించు, నందులో
నీ వొకఱప్పపాటయిన నెయ్యురతో సుఖముందువేని మో
దావహ మంతకన్నఁ గలదా? మధుపాత్రిక నందియిమ్ము సా
ఖీ, వివరించెదేల తిలకింపని రేపును? రేయి జాఱెడి\న్.

**28**

యామినినొక్కపాత్ర మధువానెద; రెంటను భాగ్యవంతుఁడ\న్
నామతము\న్ వివేకమును నాలుగిట\న్ విడియాకులిత్తు; నా
పై మది యుండిలేదను తపస్వి యవస్థ మునింగితేలి ద్రా
క్షామణి ముద్దుకూఁతురిని శయ్యకుఁ దార్చెద లేఁతవెన్నెల\న్.

**29**

మనమునఁ దెల్వియున్నపుడు మాటువడుంబ్రమదంబు; మే నెఱుం
గనియటు కైపుసేయఁ దుదిఁ గాంచువివేకము; వీనిరెంటి మ
ధ్యను చెలువౌ నవస్థయె సుఖాస్పదజీవిత; మట్టి జీవితం
బునకు గులామునై వెడలఁబుత్తు దినాలు ఖులాసగా సఖీ.

**30**

ప్రతిదినముం దలంచెదను రాత్రులయం దనుతాపమొంద; సం
తత మధుపాన భోగపరత\న్ మఱునాఁటికి మార్చికొందు; నీ
వితముగ కొన్నినాళ్ళు కడవెళ్ళ వసంతమువచ్చె నిప్పు డా
తత సుమనోభరంబుఁ దలఁదాలిచి; నే వగపిల్లు టెట్లొకో!

**26**

Camphor's effervescence and its radiance did shine
On Silver flowers blooming bright on night's dress edges fine:
You won't get such a pleasurable timelessness, enjoy the solemn wine
Who knows when gleams on our graves mounds, the moonlight divine?

**27**

This life's caravan moves in strange unknown paths of lore
In that tedious journey, enough a wink of sleep, what happiness more
I need? Hand over me the flask of wine dear, to fill my thirst store
This night is past moving, why bother about that hidden morrow sore?

**28**

In this pleasant moonshine, give me a goblet of your intoxicating wine
I shall be the doubly fortunate one, offering divorce to my religion fine
And intelligence foursome, and shall bring the daughter of grape train
To my bed that denies her love on me like a mendicant divine, in vain;

**29**

When i am in my senses alert, a chance of hearing words harsh;
In total intoxication, my intellects get numb and perish
The intermediate state, the most pleasurable one i relish
To that life i am a slave and enjoy my days in high spirits, till finish.

**30**

Everyday i think about it and during nights i started repenting
This time i must put a stop to this continuous spree of drinking
But postpone it for the next day, thus passed many days, arrived spring,
Now everywhere roses bloom, seeing it how can i let grief coming?

## 31

తారాశుక్తులు రాల్చినట్టి జగిముత్యాలట్లు పూఱేకుల\న్
జాఱె\న్ సన్నని మంచుతుంపురులు; వాసంతోదయశ్రీకిఁ గం
తారత్నం బనువైన నెచ్చెలిగ నుద్యానంబునం దోఁచె మి
త్రా, రారమ్ము సుఖింపు, మీయదను వ్యర్థంబైన రాదెన్నఁడు\న్.

## 32

విరులును పచ్చపూరి కనువిందొనరించి ముదంబుఁ గూర్చు ని
త్తఱిఁ, బరికింపు మందమును; తప్పక యింకొక నాలుగైదు వా
సరముల మంటిలోఁగలయు, సాఖీ, సుమంబులఁ గోసికొమ్ము; బం
గరు సరకంబున\న్ మదిరఁ గమ్మగ నానుము నిర్విచారత\న్.

## 33

విరహ రహస్యవేదనలు వీడుఁ దమంతన రేపోమాపొ; ని\న్
మఱవ దదృష్ట రేఖ; మధుమాసము; కాలముగూడివచ్చె; సుం
దరి హృదయానుసారిణి వనంబున నీకయి వేచియుండ నీ
తరుణమున\న్ సుఖింపక వృథా పరచింతనలేల మర్త్యుఁడా?

## 34

మన ప్రియజీవితంబు కుసుమంబుల పోలికఁ జంచలంబుగా
వునఁ బువులట్లు కాలమును బుత్తము నవ్వుల నాటపాటల\న్;
గొనగొనఁబాఱు కాలువలకోవలఁ దియ్యని పానమాని జీ
వన భరణప్రయాస మొకప్రక్కకు రువ్వుదమోసి ప్రేయసీ.

## 35

కమ్మని పిల్ల తెమ్మెరల కౌగిళులం బులకించి వాసనల్
చిమ్ము గులాబి; బుల్బులి హసించుసుమంబుల రామణీయకం
బిమ్ముగఁ గ్రోలి మైమఱచు; నేలవిలంబము? పాత్రనింప రా
రమ్ము లతాంగి, యిద్దఱము రాలకపూర్వమె పూలపోలిక\న్.

## 31

As though the twinkling stars dropped many precious pearls as rain,
Dazzling dew drops did slide over the beautiful red rose petals fine;
To the early spring morning she looked like a maiden, in this garden;
Dear! Come near, enjoy the day, once gone, it won't come back again!

## 32

Vegetation bloomed in golden yellow giving pleasure to the onlookers; Hence
Enjoy their daintiness, for they wilt and drop into the dust in four, five days
Dear beloved, pluck those flowers and enjoy their exquisiteness and fragrance
Even in hell, you shall have no worries, if you get intoxicated in this wine brace.

## 33

The secret sufferings of separation shall go away today or tomorrow for sure
The line of fortune shall never overlook you; spring season is nearby; secure
Your beloved waiting there in the garden longing for you with her heart pure
Dear friend, go and celebrate, leave those vain thoughts at once and endure

## 34

Our dear life is that of a tender flower, so unpredictable
Let us spend the time in songs and revelry, of glee and noble
And drink the sweet waters of the boisterous streams of life able
O dear beloved, by throwing aside this burden of life on to a stable

## 35

Enjoying the embraces of the silly mellowing winds, the rose garden
Emanated its fragrance fair; the nectar drunk bulbul is quite in its den
Why delay? Come fill this glass to brim; let us drink to our joy, dear maiden
Before we both wither and drop to the dust like those flowers of life's burden.

## 36

ముదిరిన కెంపువన్నె మధుపూరము దప్ప మఱేమిగాని యీ
యదనున నంటబోఁకుడని హాయిగ బుల్బులిపాడుఁ; బూఁబొదల్
మృదుల సుమాధరంబులను మెల్లగ విచ్చి వచించు 'రండి, మా
సదనములందు విందులయి సంతసమొందుడు మూడునాళ్ళన\న్.

## 37

వలపుఁ బోలంతి, యీప్రకృతి వన్యపథంబులఁ బూలపండువుం
జలుప నుపక్రమించె; విరసంబగు శుష్క విరక్తిమార్గముల్
పలుకకు; మూఁడునాళ్ళ మురిపంబుగదా మనజీవితంబు; పా
యలువడి పాఱు నిర్ఝరమునంటిన పూఁబొదరిండ్లఁ జూచితే!

## 38

అసవపూర్ణమౌ కలశ, మామిషఖండము, వెన్నరొట్టె, ది
వ్యాసమరూప యౌవనగుణాలయ వీణియ మీటుచు\న్ దినా
యాసముఁ దీర్ప నిర్జనవనాంతర సీమల నబ్బెనేని వ
హ్వా! సులతాను భోగవిభవంబులఁ గోరెడిమూఢుఁడుండునే!

## 39

పచ్చబయళ్ళు, నేటిదరిపట్టులు, నొక్కక్షణంబు శ్రాంతియు\న్
అచ్చరవంటి నెచ్చెలి, రసాంకితకావ్యముఁ గెంపుపానకం
బిచ్చగ నామని\న్ దొరకెనేని మసీదులు గుళ్ళ దాస్యము\న్
మెచ్చక ముక్తులై సుఖముమీఱఁ జరింతురు జాగరూకులు\న్.

## 40

తలఁపు\న్ లౌకిక కార్యకల్పనల గంతవ్యంబు శూన్యత్వ; మీ
వు లయంబొందినట్లెయౌదు; వసువుల్ వోనాటకు\న్ మున్నె మం
జుల వల్లీనిలయంబులం జెలుల మోజుల్ దీర్చి ఖయ్యాయ, త
ల్లలనామండల భుక్తశేష రసము\న్ ధన్యుండవై గ్రోలుమా.

**36**

‘Do not touch anything but the deep red ruby wine’-
Thus sang sweet, that nightingale in its tunes of divine
The flowery shrub too with her tender flower lips spoken fine
‘Come, enjoy the festivities for three days, in our homes, un-confine’-

**37**

Nature decided upon conducting a flower show in the intricate paths
Of these scintillating woods; so do not speak that insipid metaphysics;
Our lives are, after all a festival of three days, come, look at those bushes
With full of lovely flowers, living on the edge of the roaring streams, fearless;

**38**

A goblet full of glorious wine, a delectable piece of tender meat
A fine bread loaf buttered on both sides, a beautiful maiden sweet
Playing Indian harp melodiously is available, which idiot of street
Wishes for the luxuries of a king in this desolate jungle interior heat?

**39**

Green meadows, rustling streams, leisure moments, a heavenly born
Nymph like companion, a great book of lore, crimson ruby red wine,
If available at hand, people run off the slavery of temples and mosques fine,
Live happily ever after with awakened pleasures of life without any pain.

**40**

With these mundane activities you do gain nothing but nothing,
Before you lose all of your precious lives, satisfy the dribbling
Desires of your companions in these flowery subtle shrub housing
And enjoy the nectar remained in the blooming flowers of this spring.

## 41

వాదులుమాని నాసరస వారుణినానుము, దానితో మహా
మ్మోదు సమస్తరాజ్యరమ పోలదు! వేణువినోదగీతి దా
వీదు గళస్వనంబటుల విశ్వ రసోదయ హేతువయ్యె శా
తోదరి, నేఁటి సమ్మోదము నోడకు రేపను జూదపాటలోన్.

## 42

కను మెపుడో యకాండముగ. గాలము నీపయి దొమ్మిపోటు సే
యనిపుడే గులాబి జిగులారెడు ద్రాక్షరసమ్ము నానుమా;
తనువు నశించి దుమ్మగుట తథ్యము; నీవు పసిండిముద్దవా
జను లొకసారి పూడ్చ మఱుసారి నినుం బెకలించి యెత్తఁగన్

## 43

చెలియరొ, నిన్ను నన్ను విరచించిన యప్పడు సృష్టికర్త ముం
దల లిఖియించెనేమొ సురఁద్రావి సుఖింపఁగనాకు, హృత్తటం
బులు దెగిపాఱు ప్రేమరసపూరము గిన్నెలనింప నీకు; నా
శలు ఫలియింప మద్యకలశంబును నీవుఁ జిరంబు వెల్గుతన్!

## 44

కొసరు నిర్ఝరంబు సురకాంతలు నాకమునందు నుందురం
చాసపడంగ నేల చెలియా? తొలిసంజల నీవు వోయు ద్రా
క్షాసవ మా నదీజలమునంతటి కన్నను దీపుగాదె! నీ
దాసులు పాదుషాలను వదంతియె చాలదె యాపుదెల్పఁగన్.

## 45

చానా, నీసరసాస్యబింబమునకున్ జమ్షీదుపాత్రంబు దీ
టౌనే? నీపదమార్గమందు మృతి పూర్ణాయుష్యలాభంబుకం
టె నేటౌగద! కోటిబాలరవులే నీపాదరాగంబునన్
స్నానంబాడ, మదీయజీవితము భాస్వద్ధామ మౌటబ్రమే!

## 41

Give up the arguments and grant me the glorious wine in abundance;
The entire kingdom of Mohammad comes no near to its magnificence;
The flute song of David enlightened the universe in pure bright essence,
Do not gamble away today's fun for the uncertain tomorrow's existence

## 42

Time without any reason attacks you unawares, my love!
Enjoy this intoxicating wine bubbling like ruby roses now;
This earthen vessel for sure decays into dust; not a gold lump to allow,
To be buried now and to be retrieved by people in later days somehow!

## 43

When God created us, He seemed to have written on our fore-heads up,
To me to be intoxicated by this great wine, O beloved! For you to fill this cup
With the wine waters of love flowing out of the broken banks of the sum up
Heart ponds; dear, hand over me the goblet drawn to the brim with grape pulp

## 44

Why crave for the unseen waters from the heavenly brook
Given by the celestial nymphs? The sweet grape wine you invoke
Into me in the early morning any day proves better! Hey, look!
The rumour says, your slaves are the kings of all corners and nook!

## 45

How can one compare your beautiful face to the crystal glass of Zamshed?
Treading on your path even the death transforms into full span of life ahead,
Millions of young Suns take bath in the radiance of your pink rose feet red,
This small life of mine shall glow vivid with the suffusion of your radiance shed!

## 46

వనిత, యనుంగు ముంగురులపైఁ జెయివైచితి నంచు నూరకే
కనలెదవేమొ; నాయెడఁద కట్టువడె\న్ నెలవంక యుచ్చులం;
జెనఁటి తమాషకై యురులఁ జేయిడ; నా హృదయంబునేనొ కో
రినయటు బుజ్జగింప బెదరించెదవేల తుటారి చూపుల\న్.

## 47

అమృతరసాయనోష్ఠి, స్ఫటికాసవపాత్రము నాకుమాఱు నీ
సుమరదనచ్ఛదంబున నసూయ రగుల్కొన ముద్దుపెట్టెఁ; బం
తముమెయి దాని నెత్తురును ద్రావకయుండిన నను ఉమ్రఖ
య్యము యని పిల్వఁబోకు, తగవౌనె పరాంగన మోవిముట్టఁగ\న్.

## 48

చెలియ, మనోహరప్రణయ శీతలత\న్ సుఖియించు నామనం
బలమటతోఁ దపించు నకటా! భవదీయ వియోగకీలల\న్;
దెలియదొ, సాఖియార్తులకు తియ్యని మందని; ప్రాణముల్ త్వదం
ఘ్రుల విడిపింతు; రమ్ము, బ్రదుకు\న్ నిలబట్టెద నిట్టియాసల\న్.

## 49

వలపులదివ్వె, నీమృదుల పాద లతాంతము ముద్దుగొందు; న
న్వల మధురాధరంబులయినం దులఁదూగవు దానితోడ; రా
త్రుల సహవాసకామినయి రోసియు ని\న్ గనలేక భగ్నవాం
ఛలఁ జివురించు లజ్జ పెలుచం బవలెల్లను బుత్తు దీనత\న్.

## 50

చెలియరొ, నీవియోగమునఁ జిత్తము చీకి కృశించె; నీవు నే
వలనికిఁ బోయిన\న్ విడువఁ బయ్యెదకొంగు; నిరంతరంబు ని
న్వలచినవార లెందఱొ వనారిలి కూలిరి నీవు పోవ; నే
డెలమి దొలంక వచ్చితిని; ఎందఱు నీబలిపీఠిఁ జత్తురో!

**46**

You got angry and sulked that i touched your fore-locks soon
Why, my heart got caught in the sturdy net of that crescent moon
To retrieve my heart i just tried my best, calm, humble and no swoon
Instead of pitying me, why you scare me with your piercing looks of harpoon?

**47**

The crystal glass filled to the brim, with its ruby lips blaze
Gave me a kiss to inflame jealousy in your rosy face glaze
Call me not Omar Khayyam if I fail to drink its blood in rage
Don't i know that it is sin to touch any other woman even in craze?

**48**

My mind that enjoys the voluptuous coolness of love vine
It is now weeping in your separation, o dear maiden of wine!
You are the sweetest medicine to the travellers like me, i release mine
To live at your feet, come, save this tiny life in thirst, with hopes of divine.

**49**

A lamp of love, your tender feet, roots of a vine, i would like to kiss,
Other girls' sweet lips cannot be compared to it in giving such bliss,
O dear, in nights, for a companion i look for you in vain and hiss,
With ruined hopes and in shame i spend my daytime in dire distress.

**50**

Longing for you my mind became week and fragile,
Where ever you go i determined to follow you agile,
Many a one loved you collapsed, with your exit awhile;
Again you returned, now, how many die at your altar febrile!

## 51

లలనా, కోమలమైన నీతనువు నేల\న్ లీనమైపోయి య
వ్వల నానావిధ భాండభాండికల రూపంబెత్తుఁ; దత్త్వజ్ఞులీ
చల వృత్తంబును నమ్మఁబోరు; నిరయ స్వర్గానుసంధాన క
శ్మల చిత్తంబుఁ బురాతనాసవమున\న్ స్నానంబు గావింపుమా.

## 52

అంతములేని యీభువనమంత పురాతనపాంథశాల; వి
శ్రాంతి గృహంబు; నందు నిరుసంజలు రంగుల వాకిళుల్; ధరా
క్రాంతులు పాదుషాలు బహరామ్ జమిషీడులు వేనవేలుగాఁ
గొంత సుఖించి పోయిరెటకో పెఱవారికిఁ జోటొసంగుచు\న్.

## 53

అంబరం బొక చిత్రగీతంబు; రవియు
దీపపు\న్ శెమ్మె, లోకంబు తెరపటంబు;
నీడబొమ్మలు మనుజులు; నిఖిలమునకుఁ
గాలచక్రంబు నిర్ణేత; గతి యనాది.

## 54

ఆదిమధ్యాంత రహితమై యలరుచుండు
కాలయవనిక భేదింపఁ గలమె మనము?
ఇటకు నెందుండివచ్చె నింకెటకుఁ బోవు
ప్రాణి యను ప్రశ్న కెవ్వాఁడు బదులు సెప్ప?

## 55

కానలేము కాలపు మర్మమేను నీవు;
ఆ జిలుగు వ్రాఁత చదువ సాధ్యంబె మనకు
తెరవెనుక నేను నీవను పోరపు గలదు;
ఆ విభేదము తెరయెత్త నంతరించు.

**51**

This tender beautiful body of yours becomes dust before long
And transform into diverse shaped pots and vessels of throng
Philosophers do not believe in this cycle, so, to let this mind come along
Bathe it in the ancient intoxicating ruby wine, to compose the heavenly song

**52**

An age old caravanserai is this infinite universe, a brilliant rest house
To that house both dawns are the gorgeous doors; kings, gentle and louse,
Emperors, Bahrams, Zamsheds in millions enjoyed their stay in no grouse
And left to unknown destinations, giving place to other sojourners to browse

**53**

The sky is a beautiful blue song; a bright lamp bridge
Is the Sun; this world is a screen picture; the shadows at edge
Are the human beings; the wheel of time is the gleaming judge
To all that exists; the movement is an ancient life energy sledge

**54**

How can you break the screen of Time, and
Which has no beginning, middle or end?
How life has come here, where it goes after this bend,
Who can answer this perennial question, none can comprehend?

**55**

We can never decipher its secret code,
The secret of Time is unrevealed on this road,
Behind the screen you and I may be diverse hoard
That difference disintegrates once the screen is lifted broad.

**56**

అణుజునై యెగిరితి రహస్యాంబరమునఁ;
బిన్న పెద్దల శుశ్రూషవేత్త నైతిఁ;
గాని, లోగుట్టూఁదెలుపు నొక్కనిని గనను;
మఱలివచ్చితిఁ బోయిన మార్గమందె.

**57**

సతముఁ దత్త్వవిచారంబు సలిపిసలిపి
మూలసూత్రంబు నెవరైన ముట్టినారె?
నేఁడు నిన్నట్లు; రేపును నేఁటియట్లు;
అందనిఫలంబు చేచాఁప నందుటెట్లు?

**58**

అఖిల శాస్త్ర పురాణ తత్త్వాబ్ధి లీఁది
పరమ విజ్ఞానదీపమౌ పండితుండు
కాళరాత్రిని మార్గంబు గానలేక
యల్ల మామూలుకథఁ జెప్పి యంతరించు!

**58**

జీవితంబెల్ల బహుశాస్త్ర సేవలందుఁ
గడపితి, రహస్యములు చాల గ్రాహ్యమయ్యె;
నిప్పుడు వివేకనేత్రంబు విప్పిచూడఁ
దెలిసికొంటి నాకేమియుఁ దెలియదంచు.

**60**

మనకు ముందేఁగినట్టి యా మాన్యులెల్లఁ
బ్రబల గర్వాంధ నిద్రాబద్ధులైరి;
నెలఁత, మధువాని నావల్ల నిజము వినుము;
వారు చెప్పిన చదువెల్ల వట్టి కల్ల!

**56**

Like a little bird i flew in to the undisclosed sky
Served small and big seers and sages gone by
But nobody seemed to know the inside secret, why?
So retreated my way, back to square one, again to try!

**57**

Spending the entire life in quest of truth and to preach,
The essential string, did anybody ever tried to touch?
Today is like yesterday, tomorrow just like today, so much
Then, how to get to the fruit that lies beyond one's reach?

**58**

The learned man and polymath, an expert in all sciences
The lamp of knowledge and a pundit in many lore and nuances
Finding no way in the pitch dark night, loses nerves and senses
Flees in fear hither and thither, finally drops his life and pretences

**59**

All my life i spent my time in deciphering the mystic keys
Of many sciences and i thought i understood the hills and valleys;
Satisfied, when i opened my eyes of knowledge, on the galleys
Of the world, to find that i know nothing plain about anything that rallies

**60**

All these gentlemen that preceded us ripe,
Lying still, in deep profound sleep gripe,
Dear girl, hear this from the drunkard of life pipe,
All their teachings are just hollow and trifle tripe!

## 61

నే నొక తత్త్వవేత్తనని నిందయొనర్చిరి కానివారు; నా
మానసవృత్తి వార లణుమాత్ర మెఱింగిన నట్టులందురే?
కాని, మఱేమి దేవుఁడెఱుఁగండె మనంబు; వ్యధాకులాయమౌ
ఈనిలయంబుఁ జేరితి; గ్రహింప నసాధ్యము జన్మమర్మముల్.

## 62

పూవుఁ జెక్కిళు లందంబు దావి రంగు
నిక్కునీటును గలదు వర్ణింపనేల;
బోధపడదేమొ యైహిక భోగశాల
సృష్టికర్త యిట్లేల చిత్రించె నన్ను?

## 63

ఏమి ప్రయోజనంబు గన నిష్టములేనిదె నన్నుఁ దెచ్చె; నిం
కేమి యశంబు గౌరవము హెచ్చును నాన్ సమయింప; దైవలీ
లామహిమోన్నతిన్ మదిఁదలంప నసాధ్యము; రాకపోకలే
లా? మన జీవితంబునకు లాభము కేవలజీవితంబెకా!

## 64

లలనరో, మున్ను నస్థితిజలంబున నేనను విత్తునాటి, య
వ్వలఁ బరివేదనాగ్నిశిఖఁ బ్రాణము వోసెను; గాలిపోల్కిని
య్యిలసకలంబుఁ గ్రుమ్మరుదు; నెచ్చటిమృత్తికతోడఁ జేసెఁ గ్రం
తల కిరపైన యీతనువుఁ? దాఁకినఁ దప్పిన మన్ను దుమ్మగున్.

## 65

ఇలకు రాకపోకల నాకు స్వేచ్ఛయున్న
రాకయుందును; వచ్చినఁ బోకయుందు;
వీలుపడునేని యీపాడునేలయందు
ఉనికిపుట్టువు చావులేకున్న మేలు.

**61**

They scorned me saying i am a dreamer- philosopher
If they knew an atom of my reeling mind's behaviour
They desist; now, arrived at this house of pain and labour,
God knows my mind, but, no human knows the secrets of life's ardour!

**62**

Why describe in detail the exquisiteness
-Of flowers and their rosy red cheeks loveliness?
Otherwise how wise miss this pleasure-house stylishness?
Then, why the Creator created me in this fashion passionless?

**63**

Expecting what, he brought me to this earth?
Disgusted with what, he wishes me to leave this berth?
Impossible to think about God's play; our arrivals and departures unearth
Nothing; the profit to this life is the life itself, the secret of death and birth.

**64**

Sowed a seed in the waters of non-existence as 'I'
To it gave life with the flame of compassion and kind eye
Then I roamed around like a restless wind and with what clay and dye
He made this pot prone for breakings, once dropped becomes dust and die!

**65**

If i were given a choice, I wouldn't believe
To come over here; if i come then i won't leave;
If that is possible on this stupid earth sleeve,
It is better to exist without birth or death as reprieve!

## 66

అయయో! మూలధనంబు హస్తగళితంబౌచుండె నానాఁటికి\న్;
వ్యయమైపోయిరి మానవుల్ మరణశయ్యాసుప్తులై; తన్మృతా
లయ వృత్తాంత మెఱుంగ గోరి వయసెల్ల\న్ వేచుటేకాని యా
రయ లేనైతి దివంబునుం డిటకు యాత్రల్ సేయు దేశాటుల\న్.

## 67

తనచేచేత నొనర్చినట్టి యొకపాత్ర\న్ భగ్నముంజేయ నే
మనుజుండైనఁ దలంప; డంగములు నిర్మాణంబు గావించి మో
హన రూపంబులు, మోవిఁదేనె యెదలో నత్యంతరాగంబుఁ గూ
ర్చినదేవుండు మఱేల యిట్లు నిజసృష్టింగూల్చు నున్మత్తుఁడై?

## 68

ధారుణినుండి యుచ్చశనిదాఁక కలట్టి కడింది చిక్కులం
బూరితిగా సడల్చితిని; మోసపుటక్కుల బందెగాను; దు
ర్వార నిరోధముల్ గడచివచ్చితి; నయ్యును, సాయశక్తులం
బోరి వదల్పకే విసిగిపోయితి మృత్యురహస్యబంధము\న్.

## 69

మానవులైనవా రెపుడొ మ్రందుట నిశ్చిత మౌట బాగదా
దైనను బల్లయైన సమమౌను; సితాసిత పక్షమధ్య యా
త్రా నియతిం జిరంబుగ సుధాకరుఁడు\న్ మన మట్టిమీఁద ము
గ్ధానన సంచరించు; మధువానుము; మానుము తక్కుచింతల\న్.

## 70

సమయపుఁ బాత్ర లోఁతుఁగన శక్యముగాదు; జగంబు దుర్జన
త్వముపయినూనియుండు మగువా, వగపేటికొ మద్యముండఁగ\న్
గుములకు వెల్లఁబోకు విషకుండిక మృత్యువుదెచ్చియీయఁ; గా
లముబడి నీవునేను సకలప్రజ యారుచిఁ జూడఁగా వల\న్.

**66**

Alas! The principle amount gone out of the hands steep
Expended are the men, lying on the death bed in profound sleep
Waited for ages to know the whereabouts of the house of death deep
But could not, from the sojourners of the day to the death-house heap

**67**

The pot-maker never wishes to destroy the vessel, baked with own hands
Then, God, after making this earthen body and limbs with subtle bonds
Exquisite shape and in his own image, nectar in lips and love in heart strands
Why He destroy his creation, like a madman breaking the pots on stands?

**68**

From Earth to Saturn i resolved the entire predicament
Became a prisoner to the wicked men with evil commitment
Came out victorious tearing down the barricades of confinement
But, tired in toto, to get out of the secret bonds of death's garment

**69**

It is said, men are destined to die, and it is the same flight
From Baghdad or Balki, Travelling between dark and light
We drop into the dust and the moon wanders smiling right
On our graves, so, stop worrying; fill the glass to the brim in delight

**70**

Impossible to fathom the depth of the vessel of Time, o dear, hearken!
On wickedness this world stands firm, no agony comes near to this tavern
Do not weep, moan, or cry when death offers you his darkest red wine
You, I and everyone must taste that in Time as it passes by with concern.

## 71

మరణభయంబు నాకు నణుమాత్రము లేదు; మదీయ జీవ సం
భరణభయంబె మిక్కుటము; ప్రాణము దైవము నొద్ద వడ్డి బే
హారమున కప్పుకొంటి; ఋణమంతయు నిమ్మని తల్పు దట్టిన\న్
సరసర హేమనిష్కముల సంచులు ముందఱ విప్పిపోసెద\న్.

## 72

కాలము రోషసంకులవికారముఁ జూపకపూర్వమే సుహృ
త్పాళులఁ గూడిమాడి జరుపందగు వెన్నెల పానగోష్ఠి; చం
డాలయముండు ద్వారముకడ\న్ నిలుచుండినయప్డు ఱప్పపా
టాలము సేయునే? గుటికెఁడైన జలంబును ద్రావనిచ్చునే?

## 73

పరమొ గిరమ్మొ దానితలపై నొక దోసెఁడు మన్నుచల్లి సుం
దరి మెఱుగుంగపోలములు దాఁచిన ముద్దులు దొంగిలించి సం
బరముగ శీధువానుము; నమాజులు పూజలుఁ జేయనేల? యె
వ్వరయిన వచ్చినారె మృతివాటిక కేఁగిన పూర్వయాత్రికుల్?

## 74

మాటికి మాటికిం దెలివిమాలి తలంతువు స్వర్గమంచు; న
చ్చోట నిలింపకామినులుఁ, జొక్కపుటాసవము\న్, గులాబిపూఁ
దోఁటలు నుండునన్న భ్రమతో మన కేటికొ యవ్వి యియ్యెడ\న్
నీటలఁ; జేతివెన్న విడి నేతికిఁబోదురు మూఢమానవుల్.

## 75

కొందఱు దేవకన్యకల కూటమి పండుగ యంద్రుగాని, నే
నందు మధూళి పానమె ప్రియంబని; తీరనియప్పుబేర మిం
కెందుకు, ముందుచేతగ్రహియింపుమురొక్కముఁ, దూర్యరావమా
నందముఁ గొల్పు దవ్వుల వినంబడియుం; దడవేల మిత్రమా?

## 71

I do not have an iota of fear about death, How to get on
With this present life is my main concern; me left my life plan
With God, if he knocks my door and demands his money at dawn
I shall be happy to heap the gold dinars at his divine feet, well drawn

## 72

Well before Time gets angry and restless and rise
Better to have a moonlight party with wine and wise;
When death stands at the door, not a wink of time to apprise,
He allows not even a mouthful of water to drink or any exercise;

## 73

Boon or curse let that remain in the dust of this earth
O beautiful! Steal the kisses hidden in her rosy cheeks of mirth
And enjoy this sweet drink; no need of any rituals or prayers, all myth;
Dig me! Did any old traveller returned back from the garden of death?

## 74

Every time and every word you speak of heaven with high praise,
In the illusion of visiting celestial nymphs, ambrosia and paradise,
Don't you see, those are available at hand in this tavern in disguise?
Like fools, why search for ghee throwing out butter in hand, unwise?

## 75

Some say, the festival meeting of the celestial nymphs is a visual blend
But, I declare this intoxication with strong red ruby wine is the best find
Why bargain for the loan beyond means? Try with cash at your hand
The melodious music of far, reached you now, No tarrying! Dear friend!

## 76

ఎవఁడో భగ్నమనోరథుం డిహమునే హేయంబుగావించి భా
వ వినోదంబుగ నందనంబు, దివి, రంభాభోగ మూహించుకొ
న్న విధానంబగుపట్టు; బైళుల ఝురీనాదంబు, ప్రత్యూషపై
భవముల్ సంధ్యల రక్తికన్నఁ గలదే స్వర్గంబు యోచింపఁగ\న్?

## 77

అలవడ దస్తినాస్తుల యథార్థత, నాకము సత్యమన్న పె
ద్దలనుడి యొప్పుకొన్నను, బదంపడి నమ్మకమేమి యందఱా
స్థలమున కేఁగువారలని? చచ్చిన నెవ్వరికెవ్వరో! వృథా
పలుకు లిఁకేల భూతలము స్వర్గమొనర్పుమ సాఖీ, పాత్రికన్.

## 78

చకచకలాడు ద్రాక్షఫలసారము వేణురవంబు, గానము\న్
నికటమున\న్ నిలింపరమణీమణిఁ బోలిన యెమ్మెలాఁడి! నా
కిఁక మఱియేమిలోటు? సగమెత్తియు వ్రాలెడికన్నుదమ్ముల\న్
సకియ, జయింపనే సమయసంకటముల్ త్రుటిలోన వారెవా!

## 79

నాదు యశోవగుంఠనమునం గనుపట్టెను జిల్లుచీలికల్;
పైదలి, యైనఁగాని మధుపానము మానను బ్రాన ముండఁగ\న్;
ఆ దరిబేసు లాసవము నమ్మి మఱేమి యమూల్యవస్తు సం
పాదన సేయువారొ విసుమానము నొందుదు వారి చేఁతకు\న్.

## 80

నిరతముఁ బానమత్తులము, నీతులు గీతులుఁ దెల్పఁబూన కో
విరసుఁడ, పానపాత్ర నులిపెచ్చని ద్రాక్షరసంబుదప్ప మా
సరసపు గోష్ఠి వేఱొక విచారములేదు, ప్రియాంగనా మనో
హర మధురాధరామృతము నానుటొ, యాసవ మానుటోగదా!

**76**

Some disgusted lover, thought this earth, a dungeon, in his trance
And dreamt, may be, a paradise where fair fairies frolic and dance;
But, the music in the meadows, and the magnificently splendid dawns,
We enjoy here every day, in which way, inferior to heaven, by any chance?

**77**

Neither i can say yes, nor can I say no, to a question about heaven
They say that everyone goes there after death but confirmation none,
Once death conquers who is who to whom! Why waste words of unproven?
Dear girl! Let this world transform into that mythical heaven by this tavern.

**78**

The wine that gurgles and splashes in the crystal glass
And the flute song that burgles the minds of the rank and class,
Both are with me, then what loss i incur, dear lass! In a moment less
Or more, with half open eyelids, i shall overcome the precious time loss .

**79**

Many holes and tears i found in my shredded hope
Even then i cannot stop the habit of drinking dope
Those dervishes believe in nothing except the wine lope
Amazing are their actions, no money but full merry slope

**80**

Day in day out i drink but preach no eddy correcting moral
And embrace the warmth of the glorious grape wine, no swirl
Either i savour the sweet nectar from the lips of my beloved girl
Or, get intoxicated with the foaming wine of this tavern twirl.

## 81

వారుణి నానుచుండఁ బ్రతిపక్షులు పల్కిరి: 'వద్దు ఛీ! మతా
చారవిరోధి పానకలశం' బని; యయ్యది సత్యమేని వ
హ్వారె! మతాపకృద్రుధిరపానముఁ జేసెద; ధర్మశత్రుసం
హారము శాస్త్రసమ్మతము నౌనని చెప్పరె పండితోత్తముల్!

## 82

త్రావము జాహిదీలమని దంబము గొట్టెదవేల? యంతక
న్నా విపరీతకృత్యము లొనర్తువు నిత్యము; మాయవేషముల్
భావములోని కల్మషముఁ బాపునె? మానవసంఘు రక్తముం
ద్రావెదవీవు; ద్రాక్షఫలరక్తము మాకు రుచించు నెప్పుడు\న్.

## 83

చిరిగిన బొంతలం దొడిగి సిద్ధుల మంచివివేకలోకము\న్
మొఱఁగి చరించు దుర్జనుల మోసముకంటెను మేలుగాదె యో
గురువర, కామినీ ప్రణయ గోష్ఠుల నాసవసేవ; త్రావిన\న్
నిరయము దప్పదన్న, మఱి నీ సురలోకము పాడుగాదొకో?

## 84

గురువ, సలాము, దైవమునకు\న్ మము వీడుము; మీకు మౌనమే
పరమహితంబు; అజ్ఞతను బల్కక యుండినఁ జాలు; మేము గ్రు
మ్మరునది సత్పథంబు గనుమా, నయనార్తుఁడవౌట దారి వ
క్రముగఁ దోఁచుఁ; గన్నులకు కాటుకపెట్టుము, చూపుమేలగు\న్.

## 85

తెఱవ కడాని ఱొమ్ము అగుదిండున మే నరమోపి పూవుఁజ
ప్పరములఁ గూరుచుండి మధుపాన వినోద విపంచికా రవ
స్ఫురిత ముదాత్ములైననె రుచుల్ వచియింపఁగవచ్చుఁగాని, నే
ర్చరె యలరెంటికిం జెడిన రేవళు లందు మజా నెఱుంగఁగ\న్.

**81**

Drinking wine without blinking, said mine enemies in a fit
-'Ah! Don't touch the wine goblet used by that heretic nitwit!'
I say, i shall drink the blood of those idiots, who tried to frame me in it
An accepted norm it is, to kill the wicked, and, to protect the just, a way bit!

**82**

When offered this divine wine, you boast that –'drinking is a sin
And never indulged in that one-', committing cruel deeds everyday in
And day out far worse; Do sham attires remove the stains of falsehood din?
You drink the blood of mankind; i savour this blood red grape wine in this inn.

**83**

Covering the body with tattered rags, claiming themselves as dervishes
Some wicked people deceive men of their money and matters; me relishes
This foaming wine, but desist deceit; sir! If enjoying the services and wishes
Of wine and women is a sin, then why crave for the far placed paradise rushes?

**84**

Dear Sir! For God's sake leave us here; for you silence is golden;
Just do not speak your mind; we are on the right path well trodden
Your vision is at fault that's why you see the way as crooked one
Apply collyrium to your eyes; you and your looks do better then.

**85**

To sit in style and rest on the soft beds and pillows of flowers
And to enjoy the warmth of bubbling wine and wild talk, the lovers
Of tavern arrive here; but, because it is on the way if somebody hovers
And speak morals they shall be neither here nor there and lose their covers.

## 86

కనుఁగొను శబ్దరూపరస గంధములన్ సుఖమైనస్పర్శ మో
హనమగు నీప్రపంచము ననంతముగా సృజియించి ధాత చే
సెనె శిలతోడ మానవుని చిత్తము? సద్హృదయంబు లేనిచో
జనులఁ బరస్పరప్రణయ సఖ్యము మందున కైనఁ జిక్కునె?

## 87

కలపయు మట్టి ఱాల నిడి కట్టిన దేవళమందు నీకు నే
ఫలము లభించు? ప్రేమరస భావయుతుండవయేని కామినిన్
వలపుము; ప్రాణహీనమగు బండలు వేయిటికన్న శ్రేష్ఠమై
యలరుఁగదా మనుష్యహృదయంబు ప్రతిప్రణయానురక్తులన్.

## 88

దేవ, నీవులేని గుడిఁ బ్రార్థించుకంటెఁ
బానశాలను సత్యంబు పలుక మేలు;
సృష్టి కాద్యంతములు నీవె; స్రష్టవీవె;
పాలముంచ నీటను ముంచఁ బ్రభువు నీవె.

## 89

కొందఱు ధర్మమున్ మతముఁగూర్చి నిరంతము చింతసేయ నిం
కెందఱొ సత్యసంశయము లేర్పఱుపం దలదిమ్మ గాంచ, నా
సందున మాటువీడి "యిఁకఁ జాలును లెండు వెడంగులార, మీ
కందును నిందు లేదు పథ" మంచు మునాది వచించువారికిన్.

## 90

మునుపు మసీదువాకిటను ముచ్చెలు దొంగిలిపోతిఁ; బ్రాతవై
చినిఁగెను; నేఁడునున్ మరలఁ జెప్పలకోసము వచ్చినాఁడ; నె
మ్మనము సెడంగ నియ్యెడ నమాజొనరింపఁగరాను; నీవు చ
చ్చినయెడ వీడిపోయెదవు చెప్పలువోలె నమాజు సైతమున్.

**86**

Sound, sight, taste, smell and touch with these entire five senses trove
The creator marvellously built this infinite world and then what drove
Him to sculpt the mind of man with a hard rock? A fool too cannot crave
Without a congenial heart, to enjoy the sweetness and amity of mutual love

**87**

In the temple of clay, wood and stones, what would you gain?
If you have a tender heart, fall in love with a beautiful maiden!
Instead of lifeless stones thousand lying still, a spirited well spoken
Heart is better anytime, any place that exudes love and affection!

**88**

O God! Instead of praying in a temple where you exist not,
It is better to bray truth in a house of wine or a tavern spot;
You are the beginning and the end; you are the creator hot,
You are the fate, you are the Lord of life and death and what not?

**89**

Some pass time with endless talks of religion, law and youth
Some with infinite doubts inundate their lives in vain couth
Some leave in between with disgust like a confused sleuth
Never have they found the way that guides them to the house of truth.

**90**

Last time i entered a mosque to steal a pair of shoes
They became old and useless; i returned once more that shows
Not my reverence to God, or to pacify my agitating mind or woes;
When you die, you too leave prayers like shoes and move into shadows.

## 91

సలలితగోస్తనీ ఫలరసంబునుగ్రోలెడువారు, దేవళం
బుల నిశియెల్లఁ బ్రార్థనలఁ బుచ్చెడువారు; జలప్రవాహవీ
చులఁబడి మున్గినారు; పొడిచోటి కొకండును జేరఁ; డొక్కఁడే
యలరుఁ బ్రబుద్ధుఁడై; మిగతయందఱు మత్తులు పెద్దనిద్దురఁన్.

## 92

మితిసెడ, సృష్టివేళఁ దనుమృత్తిక నెవ్వఁడు మేళవించె; జీ
విత సిచయంబునం బడుగుపేకల నున్నియుఁ బట్టుగల్పె; దు
ష్కృతులను బుణ్యకార్యములఁ జేయ లిఖించెను నొష్ట, వాఁడె మ
త్కృతులకు మూలకారణము, కీడును మేలును వాని సేఁతలే.

## 93

పాపముఁ జేసితంచుఁ దలఁపం బనియేమి ఖయామ? దు:ఖ సం
తాపము నిష్ఫలంబగు; వృథా వగపిల్లుట మాను; మెవ్వరుం
బాపము సేయకున్నఁ దన మన్నన యెందుకు? కల్మషాత్ములఁన్
'రేపు' క్షమించుఁ; బాపము హరించును దైవము; సంతసింపుమా.

## 94

ఎవ్వఁడు తప్పుసేయఁ; డిల నెట్టుల జీవిక సాగుఁ జేయఁడేఁన్;
అవ్వలఁబాపి వీఁడనుచు నక్రమశిక్ష విధింతువయ్య! యీ
రవ్వయు రచ్చయేల యపరాధుల మిద్దఱ మాట; నీకు నా
కెవ్విధమైన భేదము రహించునొ కాస్త వచింపు మీశ్వరా?

## 95

మును నే నస్థితి నిద్రనుండ నిలకుం బోఁదోలి దు:ఖంబులం,
దను సౌఖ్యంబుల నందఁజేసి మరలం దర్శించు వౌరౌర! పా
పిని శిక్షింతు వటంచు; నీచతురతఁన్ వేనోళ్ళఁ గీర్తింతు రీ
వినయార్తుల్; మఱి శిక్షకర్తుఁడవు నీవేకావె లోకేశ్వరా?

**91**

Those that enjoy the delicious bubbling red grape juice,
And those that pray the gods in temples with much prejudice,
All swept away in the floods of time, none reached the dry lands or ice,
Except one, all drowned in the waters of big sleep forever, wise or vice.

**92**

Who is that potter that mixed the clay and ash to make this pot of broth?
Who is that weaver that put the warp and weft in place to weave this cloth?
Who is that scribe that scribbled the good and bad on my forehead swath?
He is the perpetrator for all my doings, good or evil, all his mercy and wrath!

**93**

Why worry, O Khayyam! Having done a sin and repenting later!
No use of that remorse; stop crying over the spilled wine and water!
If nobody does a sin what is the use of His mercy, He forgives all, no matter!
God is compassionate; He exonerates all your sins; be happy and go chatter!

**94**

Show me one who doesn't commit mistake?
O God! Once i come there you punish me for whose sake?
Why all this sound and fury? Are we both not the offenders of this bake?
Show me the difference between you and me, Am I not your remake?

**95**

When i was in deep sleep, you left me on this earth bay.
Sanctioned me pleasures in my grief and again you say-
'I punish you for your sins'; this strategy of yours, Palatable in no way
To us who crave thy divine mercy; are you not punishable for your play?

## 96

కరుణావార్ధివి నీవు, నే నిఁకను దుష్కర్మంబు వర్జించి ని
ర్భరవైరాగ్యముఁ బూన నీవు కృపఁజూపంబాత్రులెవ్వారు? నీ
బిరుదున్ నిల్పుట కే నొనర్చితిని నిర్భీతిన్ సమస్తాఘముల్;
సరకం బంటకయున్న వీలగునె పశ్చాత్తాపముం బొందఁగన్.

## 97

నీవు కృపాంబురాశివివఁట! నిక్కమయేని ఇరాముతోఁటకుం
బోవఁగనీక పాపిజనమున్ మరలించుటయేల? భక్తులం
గావఁగ వత్తువేని కృపగాదది, బేహర; మింద నున్న మీ
యాపుల కన్నఁ, బాల్వలయునా పసిపాప కటన్న సామెతా!

## 98

అంబరు ముంగురుల్ నొసలి యంచుల వ్రేలఁగఁ జూచినంత మో
హం బెసకొల్పు కోమల లతాంగినిఁ గల్పనచేసి నీకు న్యా
యంబె మఱెవ్వరున్ మొగమునారయరాదని యాజ్ఞపెట్టఁ; బూ
పంబును చేతికిచ్చి తినవద్దని చెప్పుట యేల దైవమా?

## 99

మనుజుని వారుణిం బ్రణయమాధురి సుందరిఁ జేసి భూమినం
దనమున కంపినాఁడవు; మనంబగుఁ బ్రేరక మెల్లకర్మకున్;
వెనుక నదేల మాతలను వేసెద వీ యపదూఱు? నీవె శా
సన మపరాధియున్ మఱి విచారణకర్తయు; చిత్రమీశ్వరా?

## 100

అలరె విమర్శనంబు! కననయ్యె వివేకము; సర్వశాస్త్రముల్
దెలిసిన పండితోత్తములనే నిఱుపేదలఁ జేసినాఁడ; వం
జలిని ప్రసాదమై పిడుగు జాఱును భక్తుల; కింతయేల? దు
ష్టులకు సుఖంబు సంపదలు చొప్పడు, నింపగునీకుఁ బాపముల్.

**96**

Most compassionate and merciful you are; O God! if i depart
From my vices and misdeeds, who will be there to look up and impart
Your kindness! I committed all these sins to prove the unsurpassed part
That you are sympathetic; is repentance not enough to avoid that hell-mart?

**97**

If what they pronounce is true, you are the most compassionate one,
Then, why do you turn away people from the Hiram's pleasure garden?
If you come only to rescue your devotees, that is not mercy; if asks someone
Does your infant need milk, more than your cows, what to say to that one?

**98**

Dazzling, dark curls dangling over her beautiful forehead
The maiden, most mesmerizing and voluptuous one, you created,
Is it fair to pass strictures to look at her visage, as a crime to be punished?
It is as good as offering child sweets and not allowing him to eat wide-eyed!

**99**

You made this human enamoured by this brilliant wine and conveyed
Him to this earth's paradise; all the stimulants are here to draw and shed
This fragile mind;  Then you say you have to answer with your head
You are the law and law-breaker; judge and reprobate; o God, go ahead!

**100**

Criticism excelled, wisdom was visible, and you made the world dim
Of the masters of all sciences and books to wither in poverty brim;
To the devotees, in their folded hands, the lightning slides fast and grim,
Why you sanction riches to the wicked people? The sin is yours to trim.

**101**

నెలఁతా, దేవునికట్లు నాకును జగన్నిర్మాణమర్మక్రియల్
గలవే\న్, దుర్విషమప్రచారి యగు లోకంబు\న్ యథేచ్ఛామతిం
జెలువంబౌనటు సంస్కరించి నవసృష్టింగూర్తు సన్మార్గవ
ర్తులు ప్రాజ్ఞుల్ భువి సర్వసంపదల సంతోషంబుగ\న్ వర్ధిల\న్.

**102**

ఈ విషవృక్షలోకమును నింకొకరీతిఁ బున: సృజింపుమం
చే వినతి\న్ వచింతు; నది యిష్టమయేని రచించు చెచ్చెర\న్;
దేవ, మదీయ నామమును దెప్పనఁ బట్టికఁ గొట్టివేతువో,
నావయసు\న్ శతాధిక మన\న్ సవరింతువొ చూడఁగావలె\న్.

**103**

కోరిక లన్నియు గుడుపుగూరవు, సౌఖ్యము దు:ఖమెప్ప డం
గూరురసంబుఁ జేఁదటులు గూడియెయుండు, గులాబి కంటకాం
కూరము లంటియుంట మనకుం బరివర్జ్యమె? అంపకోఁతలం
జీరికలౌట దువ్వెనయుఁ జేకొను జవ్వని తావిముంగురుల్.

**104**

ధనము నలక్ష్యభావమునఁ దత్త్వవిదుండు నుపేక్షచేసినం
తినగతిలేని పేదలకు, దివ్యవనంబగు నిజ్జగంబు బం
ధనమగు; పైఁడిసంచుల మదంబున విప్పి గులాబి నవ్వఁ గం
బనవును నీలకాంత వని బాఅలుచాఁపుచు నుత్తచేతుల\న్.

**105**

కనుల హిమాంబుబాష్పములుగాఅవచించె గులాబి, ముద్దు మో
మును నగుపోయగంబుఁ దలపోయక, నన్ను సుగంధకారి కాఁ
చునకట యన్న, బుల్బులియు, సుందరి, సామెతవింటె; నేఁడువిం
దును నొకయేఁడుకుందు; విధిదుష్టమవార్యమటంచుఁ బల్కెడి\న్.

**101**

Dear girl! If i too have the power of creating this world like Divinity
I wish to reform this sinful, evil propagating, cruel humanity
Into a more civilised society, where kind, compassionate, amity
Natured people live happily ever after in peace and prosperity;

**102**

Do you wish to recreate this world-tree of poisonous nature?
Do it quickly accepting my proposal of reorganizing its culture!
If you wish to strike my name off from that list, or structure,
Do it, or increase my life-span for hundred years, let me see the picture!

**103**

All our desires are a mixture of happiness and grief
The most sweet grape juice shall has its sourness brief
The gracious red roses have thorns but to possess those grants relief
The comb suffers cuts by the saw but excels in the hair locks of a lady chief ;

**104**

If the rich men doesn't hoard money and distribute
This world shall be a paradise to the poor and destitute
When roses open their sacks of gold, whole forest of bluebells pay tribute
Of smiles in jubilation, stretching their arms widespread, in joy contribute;

**105**

The shy shining rose said with tears rolling on her cheeks late,
'Not caring for my beauty they enquire about the fragrance crate'-;
'Now a feast, tomorrow all waste, it is the handiwork of the fate'-,
Said nightingale in its most mellifluous note, sorrowful but great.

## 106

కాలశరాసనోత్పతితకాండము తీక్ష్ణము; తచ్ఛిలీముఖ
జ్వాలల మాడకే మనుము; వాడనిపుంటను చౌడుఁ జల్లు దు
ష్కాలము నీకు నోటఁ బులకండము బాదముఁ బెట్టవచ్చినన్
నాలుకఁ జాపఁబోకు మొకనాఁడయినన్, విషదిగ్ధ మద్దియున్.

## 107

విధి నిబద్ధములైవచ్చు వెడలిపోవు
నఖిల సుఖదుఃఖములు నీ కయాచితముగ;
జడియ బోకు రుస్తుముజాలు శత్రుఁడైన,
తాయి సఖుఁడైన విందులఁ దలఁపఁబోకు.

## 108

రెండుదినముల కొకతూరి యెండురొట్టె
బోసిముంతెఁడు చలినీళ్ళు పుట్టునేని
ఏల నినుఁబోలువానికిఁ గేలుమోడ్పు?
నొకనికి గులామవై యెందుకూడిగింప?

## 109

విషము నమృతంపు మసిబుడ్డ విధి కలంబు
ముంచి లోకుల నుదుట లిఖించు మొదటఁ;
గరఁగ దఱుఁబేద కన్నీటి కాల్వనదియుఁ,
బరమభక్తుని యనుతాప వహ్నిఁ జెడదు.

## 110

కాన నెదిప్రాప్తమైనను గారవించు,
వలయు వలదని యేర్పఱుపంగ లేవు;
అంబరంబును నీకు సహాయపడదు,
తానె తలక్రిందుగా వ్రేలుఁ; దడవు నిలదు.

**106**

Very hot and fierce that arrow from the bow of time
Save yourself from the flames of its stony arrow heads prime
Fate spoils the fertile land by spilling sand and stone of lime
In bad times even the almond sweet becomes lethal food slime

**107**

Under the control of Fate, without your appeal
Sorrows and pleasures come and go no big deal,
Even your enemy is Rustum don't get nervous and weal
Even he is a friend of Tai don't indulge in feasts and meal.

**108**

A little dry bread once in two days to quench
The hunger and a pot full of cool water to drench
The thirst is fair enough; why bow your hands to any crunch
And why work like a slave in somebody's land or trench?

**109**

In the ink-bottles of poison and ambrosial property
Fate dips its pen and scribbles on one's fore-head moiety.
Neither can it be washed off by the tears of poverty
Nor by the repentance of a great devotee in piety.

**110**

Accept whatever comes to you with humility
You cannot decide about what comes to you as felicity,
Or misery; Even the sky cannot help you in futility
It is hanging upside down itself, in its facility.

## 111

ఇల చదరంగ; మందు జనులెల్లరు పావు, లహస్సులున్ నిశల్
తెలుపును నల్పుగళ్ళు; కదలించును రాజును బంటుఁ దక్కు పా
వుల విధియాటకాఁడు; పలుపోకలఁ ద్రిప్పను గళ్ళుమార్చు, న
వ్వల నొకటొక్కటిం జదిపివైచు నగాధ సమాధిపేటికన్.

## 112

జ్ఞానపటాలయమ్ము నొడికమ్ముగఁ గుట్టు ఖ్యామ నేఁడు దుః
ఖానలదగ్ధుఁడయ్యె, యముఁడున్ బెనుకత్తెర జీవితంపు బి
ట్టూను గుడారుమోకుఁ దెగనొత్తెఁ; బ్రపంచపుసంతలోన దు
గ్గానికి నమ్మె నిన్నుఁ బలుగాకిదలాలీ విధాయి, యయ్యయో!

## 113

మనమున కెక్కినట్టి యభిమానులు మిత్రులుఁ జెల్లినారు; యౌ
వన మధుమాసముం గుసుమభారము రాలిచిపోయె; జీవితం
బను సరకంబునందు నడుగంటె మధూళియు; నేదినంబు వ
చ్చెనొ మఱియెప్పుడేఁగెనొ దిసింపదు హర్షవిహంగమిప్పుడున్.

## 114

పూవులకారు రాకలకుఁ బోయెడిసీతులకున్ రసోజ్జ్వల
జ్జీవిత కావ్య పత్రములఁ జెచ్చెఱఁద్రిప్పితి; శోకసర్పద
ష్టావిలమౌ హృదంతరము నాసవమున్ ప్రతియోగమొక్కటే
కావ సమర్థ; మింక ముదికాయము లేఁతగిలంగఁ ద్రావెదన్.

## 115

విమల మనంబుతోడ మధువిక్రయశాలకుఁ బోతి నిన్నరే
యి; మధురవాణి, సాఖి, హృదయేశ్వరి పాత్రిక నింపితెచ్చి త్రా
వు మనిన వద్దటంచు సరిపుచ్చితిఁ; గ్రమ్మఱ "నాదుప్రేమపై
రమణుఁడ, యానపెట్టితిని, ర" మ్మనఁ దెమ్మని యానతిన్ బలే!

**111**

Everyone is a pawn on this chess-board here; Days and
Nights are the white and black squares; even the king of land
Is moved like a servant from square to square; fate is the player around;
Later kills one by one and throws them in the deep burial box underground.

**112**

Khayyam who makes tents with the cloth of wisdom
Today got burnt in the flames of misery and grief kingdom;
Death with his big scissors cut the main rope of the tent and freedom;
It sold you for a meagre cent in the world market to the cruel fate at random.

**113**

Friends and companions are not here anymore, the spell
Of youthful spring gone shaking down the flowers from the dell;
Life became drab; wine too touched the bottom; not aware well
Of the coming and going of the day; hushed is the bird of joy in this swell.

**114**

To the morals that leave the arena during spring flower bloom
I did handover the leaves of my splendid life's book in an arcane gloom
Now my heart is bitten by the serpent of grief; to revive it i need a boom
Of this great medicine of wine, to renovate this aged body to youthful groom.

**115**

Yesterday night in a peaceful mind I visited the tavern
My beloved wine girl brought me a jarful of splendid wine
i said no, in a plaintive mood and tone; and left the decision
On that adored Lord, to order or not to order is the question.

## 116

ఆసవ కుండికం బెదవులానఁగఁ బట్టినయప్డు దీర్ఘ ని
శ్వాసముతో వచించెఁ దనసంగతి; "నాకును నీకుఁ బోలె రో
జా సుమనోరథంబు వికసన్నవహాసము లుండె; జీవముం
బాసిన మానవుల్ మగిడివత్తురె? వీడకు నాదు సఖ్యము\న్."

## 117

ఆకూజాయును నన్నుఁబోలె ప్రణయవ్యామోహముంజెంది కాం
తాకమ్రాలక శృంఖలావలయ బద్ధంబయ్యెఁ గాఁబోలు ము\న్;
నాకుందోఁచుఁ దదీయకంధరను లగ్నంబైన చేకొండె యో
షాకంఠ ప్రమదోపగూహనమున\న్ సంసక్తమంచు\న్ సఖీ.

## 118

నిన్నటిరోజు కుమ్మరిని నేఁగనుఁగొంటి బజారువీథిలో
మన్నొక ముద్దఁజేసి మడమం జెడఁద్రొక్కుచునుండ, వానితోఁ
దిన్నగ మందలించె నది దీనత "మెల్లఁగ నల్లఁ ద్రొక్కుమో
యన్న, యెఱుంగవే నను? నొకప్పుడు నీవలె నందగాఁడనే!"

## 119

మానగదోయి, యెందనుక మానవమృత్తికఁ దెచ్చి ముంతలు\న్
బానలుఁజేసెదీవు మఱవందగ దందఱు నట్లెయౌట; య
జ్ఞానముచే నిజంబెఱుఁగఁ జాలవు; నేనుగ్రహించితి\న్; ఫరీ
దూను శిరంబుఁ గాంచుమ యదో! దరిబేసి కరంబు దగ్గఱ\న్.

## 120

పొలుపుగ మాటనేర్చినవి మూగవి కుండలురెండువేలు లో
పల నొకమూలనుండి యిటువల్కె ననుంగని "కుంభకారులు\న్
విలిచినవారు, మమ్ముఁ బురవీథులనమ్మిన వారలేరి? యే
తలమున కేఁగినారలు? వదంతి యెదేనియు విన్నఁ దెల్పుమా."

**116**

With a deep sigh, touching tenderly the brim of the goblet
To my lips she said about her situation; like you in the chalet
i was happy and all smiles of roses in full bloom, that is past, let
It go! If you lose life will it come back? Dear, leave not my amity mallet.

**117**

Might be the goblet too; fell in deep love with her, taking chances
And got detained by the manacles of that brilliant maiden's glances
That got concentrated at the neck of that wine jar carved with lances
And joined the neck of her with hidden joy like me looking for romances;

**118**

I found a renowned potter yesterday in the market street kneading
The soft clay and pounding the earthen mass with his feet smothering
And squeezing; It said to him in its plaintive voice-'be gentle, O sibling,
Don't you know me? Just like you, I was once so handsome and ravishing;

**119**

How long do you wish to continue this business of bringing the clay
Mixed with human traces and knead it into pots and vessels at bay?
You fail to understand the truth because of your ignorance and way,
That dust is the head of the Farid, this is the hand of the dervish, I say!

**120**

The pots, jars and vessels some talkative, some dumb and slow
Stocked in a corner in thousands, started speaking out to me in flow,
'Where were those potters that made and sold us in the streets, high and low?'
Which land they went? If you know any news or rumour, please let us know!

## 121

ఎందుకుఁ జూచినన్ గనక యేఁగెదు? చక్కని గిండిగానొ, న
న్నందఱు వ్రేలుచూపి పరిహాసము చేయుదు; రైపు నాది గా
దిందుఁ, గులాలశిల్పి నను నిట్లొనరించె; రచించు నప్పుడుం
దందరలాడె నేమొ చెయి త్రావుడుమత్తున, నొక్క నొట్టగన్.

## 122

ఓరీకుమ్మరి, పిల్చువచ్చు; వినుమా యొక్కింత నాకోర్కె; నా
గోరీమృత్తికఁ బానపాత్ర లిటికల్ కూజాలు జాడీలు నొం
పారం దీరిచి యమ్మవోయి మదిరాపణ్యంబులన్; గోస్తనీ
సారస్పర్శఁ బునఃప్రబోధితుడనై సత్యంబుఁ జాటించెదన్.

## 123

కడుగుఁడు నాశవంబుఁ దడిగా మధుధారల; ద్రాక్షపుల్లలుం
బుడకలు పెట్టియల్లి ననుబూడిచి పెట్టుఁడు; శీధుబిందులన్
వడిసెడి నాదుమృత్తికల వాసన గుర్తగుమీకు; 'రేపు' నన్
బడయుదు రాసవాలయము వాకిటనో, చెలి కాలిధూళినో!

## 124

ఉత్తమోత్తమ గురుల శిష్యుండ నైతి,
గురువునైతిని సచ్ఛిష్య కోటులకును;
మరణశయ్య నంత్యార్థము మందలింతు;
ధూళి జనియించితిని; గాలిఁ దేలిపోదు!

## 125

ఖయ్యామా నీ గుడారము గగనసీమ
కవల నాటియు, మౌనభ్యాసమయ్యె,
ఊఁదివేయు సమయసాఖి యున్కిపాత్ర
కమ్మ నీర్బుగ్గలటు వేయి ఖయ్యాములను.

## 121

Why do you go without looking at me? Am i not beautiful?
Why everybody laughs at my lameness?- Cried one cripple truthful;
-The same potter made me, maybe he was drunk and bellyful
His hand must have shaken, in his stupor, he pressed me baleful.

## 122

O dear potter! Hear me! Hearken my wish; from the clay of my grave
Make many pots, jars and bricks with utmost skill and sell them with a stave
To the tavern, to be filled with sparkling glorious ruby red wine of rave,
With that tender touch of the grape juice, i shall be speaking truth and behave;

## 123

Wash my dead body wet with the streams of red ruby grape wine,
Bury me, in the casket prepared with the dry twigs of grape vine,
Sprinkle wine drops profusely on my bones and burial mound shrine
Tomorrow one can recognise me at a tavern or on her feet, as dust fine;

## 124

I was a disciple to the best teachers of god-send
Became a teacher to thousands of disciples as a trend.
I shall be conversing with them from the death bed legend,
I was born in the dust, and fly high in the wind in the end.

## 125

Dear Khayyam! Your tent may be the sky infinite
Without any rent it may be quite serene and quiet
But, Time maiden can blew it like bubbles, in any minute
With Khayyams thousand in it, by its stormy wine goblet.

# ఉమర్ ఖయ్యాము ప్రశంస

ఓయీ! ఉమ్రఖయామ, నీవు చని యెన్నొ యేండ్లుపూండ్లాయె; లే
ప్రాయంపుం జెలి సాఖియు\న్ ధరణిగర్భంబందు నిద్రించె; గు
ర్తే యౌపట్టక నీ నిషాపురము జీర్ణించెం గదా! నీదు గో
రీయైన\న్ సడలు\న్; రుబాయతొకటే స్మృత్యంకమై నిల్చెడు\న్.

పంచాంగంబును సంస్కరించు గణితప్రావీణ్యమున్న\న్ సలా
మంచు\న్ సంజరు షాహి ప్రీతిమెయి నీ కర్థాసనం బిచ్చి మ
న్నించంగల్గియు, గ్రీకుశాస్త్రముల పాండిత్యంబు నార్జించియుం
గాంచంగల్గుదె నేఁటికీర్తి కవివే గాకుండిన\న్ ఖయ్యమా?

ఎందఱులేరు జోస్యులు? మఱెందరు నీవలె హేతువాదులై
మ్రందిరి? వారి పుట్టువుల మాటయె లోక మెఱుంగఁబోదు; నీ
నందనవాటిక\న్ గఱికనట్టులఁ బూఁబొదరిండ్లనీడ మా
కందఱకు\న్ రసార్ద్రకవితాసవమిచ్చితి వాసదీఱఁగ\న్.

నీతత్త్వంబులు మాకుఁ బూజ్యములు కానీ, కాకపోనీ, మఱే
మీ, తత్త్వాలకు నేమిగాని, మధురస్మేరాస్యయౌ సాఖి దృ
క్పాతం బైహిక జీవితార్తి పరితప్తస్వాంతులౌ వారికిం
జేతఃప్రీతినొసంగు; మాకదియె యాశీర్వాద మిప్పట్టున\న్.

బ్రతుకు టెడారిలో నిసుకబాటలఁ ద్రిమ్మరి నీరువట్టి దుః
స్థితి మరణింపనున్న యొక జీవి కదృష్టపువాఁగువోలె సం
తతముఁ ద్వదీయ దివ్య కవితారస నిర్ఝరిణీ ప్రపాత మ
ద్భుతముగ చిత్తతాపమును బోనడచు\న్ శిశిరాంబుసేచన\న్.

# In praise of Khayyam

O my dear Omar Khayyam! You left this world many years ago aplomb
Your beloved wine girl Saki, is asleep in the Mother earth's womb
Even your hometown Nishapur is now in unidentified ruins! Your tomb
Is uncertain; only your poetry Rubaiyat remain forever without any comb

For your adeptness in mathematics, astronomy and wisdom
The Seljuk Sultan Jalal-al-Din-Malik honoured you in his kingdom
You have mastered Greek philosophy and sciences with freedom
But your name and fame remained forever because of your poetic stardom.

Countless were the astronomers and astrologists august,
But how many lived like you as a rationalist fearless and honest?
All of them were born and dead like the grass in paradise dust
For us you gave the poetry wine in its best under the flower vines nest.

Whether we like your philosophy and principles or not
Whenever we think of that smiling wine girl Saki in that spot
And her pleasing looks takes away the strain of the daily strife hot
Sanctions joy and happiness a blessing for us all at this time of life slot.

A wanderer roaming in the sandy paths of desert, suffering from thirst
Is about to die, reached a stream when fortune smiled on him as a burst;
Likewise your poetry is that type of cool clear water stream; which first
Quenches the thirst of the people with minds in jam and predicament worst.

తెలుఁగుందోఁటలఁ బచ్చబీళ్ళ ననురక్తిం బానశాలాప్రతి
ష్ఠలు గావించి త్వదీయకావ్యరసభాండంబుల్ గులాబీలు బు
ల్బులిపిట్టల్ మధుపానపాత్రికలు సొంపుల్ గుల్కు సాఖీయు భూ
తలనాకం బొనరింప నిల్పి రసికాంధ్రప్రీతి గావించితి\న్.

పారసికన్న శ్రావ్యమయి పల్లవకోమలమై సుధారసం
బూరెడు మా తెనుంగునుడి నొప్పిదమౌనటు నీదు భావముల్
ఏరిచి చేర్చికూరిచితి నింపగుకావ్యము నోఖయామ, నీ
పేరిఁక యావదాంధ్రపృథివీస్థలి శాశ్వతమై తనర్చుత\న్!

అలరెడు నాణిముత్యముల యాశ్రయగౌరవ మొందిసూత్రముల్
గులుకుమిటారి జవ్వనపు గుబ్బల నాట్యములాడుఁ గాదె యే
కలిమియు లేకయుండియును, ఖయ్యమ, నీ మృదుముగ్ధభావమం
జులత సమాశ్రయించు కృతి సొంపిలదే రసికార్చనీయమై.

తెలతెలవాఱ, సంజకడఁ, దెమ్మెర కమ్మగవిచ్చు పూల తా
వులఁ బువుఱేకుల\న్ విసరిపోయుత నీదు సమాధిపైని; బు
ల్బులులు గులాబిపూఁబొదలలోఁ జిరకాలము నీదు కీర్తి నిం
పొలయ నుతించుఁగాక! సెలవోయి ఖయామ, సలాము, వచ్చెద\న్.

★★★★★

యౌవనారంభమున మధురానురాగ
బద్ధహృదయయై పదునొండువత్సరముల
పాటు నాకష్టసుఖములఁ బంచికొన్న
సతికి స్మరణీయ కిడితి నీ కృతినివాళి.

✤✤✤✤✤✤

In the green meadows of Telugu gardens I established 'The Tavern's stand
High and stocked them full in the casks with the poetry wine of Khayyam Brand
and Roses, bulbul- nightingales, goblets and glasses and the lovely grand
Maiden Saki in her best charms to make this earth a paradise in Telugu land.

I made this poem sweeter and melodious than the original Persian form
By adding and subtracting a few here and there to enhance the native charm
Causing no harm to your original idea farm, and strained myself, O Khayyam!
Now your name shall be everlasting on this land of Andhra like a blessed storm

Like the invisible commonplace thread when honoured by the precious pearls
Becomes a priceless pearl necklace that dances on the breasts of young girls
O Khayyam! Your poetry possesses tender, soft, mystic thought murals
On the elegiac string is an invaluable treasure to all the discerned reader earls

In the early morning dawn, the gentle breeze touches in silence
The petals of the blooming flowers to fall on your tomb with reverence
The Bulbul song birds perching on the Rose bushes sing your eminence
Forever; O Khayyam! I wish to say good-bye, grant me the acquiescence

★★★★★

In the beginning of my sparkling youthful life
She loved me with all her heart my affectionate wife
Stayed with me for eleven years in pleasures and strife
This poetry book is an elegy in her memory as my wife and life.

✤✤✤✤✤✤

## Dr. LANKA SIVA RAMA PRASAD



M.B.B.S; M.S (General Surgery);
M.Ch (Cardio Thoracic & Vascular Surgery)
FIVS (Fellow in Vascular Surgery)
Post Graduate Diplomate in Human Rights
Post Graduate Diplomate in Television Production
Web Engineer- Web Designer
Fellow of Indo- Asian Poetry Society
Founder of Writer's Corner / Srijana Lokam
Columnist - Andhra Jyothi (Nivedana)
Cell Animation Artist (Heart Animation Acadamy - Hyderabad)
Computer Animation Specialist (Pentafour- Chennai)
Founder of Waves (Warangal Aids Voluntary Educational Society)

# డాక్టర్ లంకా శివరామప్రసాద్ రచనలు

**కవిత్వం (తెలుగు)** (Poetry) :

1. ఆల్కెమీ
2. వానమబ్బుల కాంతిఖడ్గం
3. టీకప్పులో తుఫాను
4. తంగేటి జున్ను
5. కర్కాటకం (క్యాన్సరు) (First Poetry Book about Cancer in Telugu)
6. ఒక సరస్సు–అనేక హంసలు (First Poetry Book about Psychiatrics in Telugu)
7. మరణ శాసనం – దీర్ఘ కావ్యం.

**కవిత్వం (ఇంగ్లీషు)** (Poetry) :

1. Shades
2. The Twilight Zone

**నవలలు** (Novels) :

1. In Search of Truth (English)
2. సత్యాన్వేషణలో (తెలుగు)
3. జీనోమ్ (తెలుగు) (First Biotechnology Novel in Telugu)

**కథలు, వ్యాసాలు** (Stories, Essays) :

1. కత్తి అంచుపై... (First Noir Stories in Telugu)
2. ఘుప్ కె ఘుప్ కె (రహస్యభాష) (స్త్రీల వ్యాధులు)
3. అక్షరార్చన

**ఇతరాలు** (Others) :

1. దీప నిర్వాణగంధం (About Death)
2. స్వప్నశాస్త్రం (Dreams-1)
3. కలలు-పీడకలలు (Dreams-2)
4. సంఖ్యాశాస్త్రం (Numerology)
5. **How to be Happy**
6. డా. జయదేవ్ కార్టూన్లు
7. **Bouquet of Telugu Songs and Poems**

**అనువాదాలు** **(English to Telugu) Translations :**

1. ఇలియాడ్ (Homer) - **Iliad**
2. ఒడెస్సీ (Homer) - **Odyssey**
3. ఎపిక్ సైకిల్ (Homer) - **Epic Cycle**
4. మూడు గ్రీకు ట్రాజెడీలు - **Three Greek Tragedies**
5. ఈనీడ్ (Virgil) - **Aenied**
6. తీర్థయాత్రికుని ప్రగతి (John Bunyan) - **Pilgrims Progress**
7. పారడైజ్ లాస్ట్ & రిగైన్డ్ (John Milton) - **Paradise Lost & Paradise Regained**
8. డివైన్ కామెడీ (Dante) - **Devine Comedy**
9. ఫాస్ట్ (Goethe) - **Faust**
10. నామదేవొ ధసాల్ కవిత్వం (Nam Deo Dhasal) Poetry
11. ప్రపంచ ప్రసిద్ధ కథలు (Worlds Famous Stories)
12. విలియం బ్లేక్ కవిత్వం (William Blake Poetry)
13. రసధుని (Russian Poetry)
14. జలపాతం (అష్టాదశ ఆంగ్ల కవుల కవిత్వం) (18 English Poets)
15. క్రీస్తు అద్భుతగీతాలు (The Wonderful Poems on Christ)
16. క్రీస్తు నడచిన దారి (The Path of Christ)
17. మస్నవి 1 - 6 (మౌలానా జలాలుద్దీన్ రూమి) - **Masnavi**
18. పక్షుల సభ (ఫరీదుద్దీన్ అత్తర్) - **Conference of Birds**
19. శిలప్పదికారం (తమిళ సాహిత్యం) - **Silappadikaram**
20. మణిమేఖల (తమిళ సాహిత్యం) - **Manimekhala**
21. తమిళ సరస్వతి అందెల రవళి (తమిళ సాహిత్యం) - **Sangam Poetry**
22. డబ్బు-మని-షి - **Money Poetry**
23. శాంతి యుద్ధం - **War-Peake Poetry**

**అనువాదాలు** (తెలుగు మరియు ఇతర భాషల్నుంచి ఇంగ్లీషులోకి) **Translations :**

1. **Modern Bhagavad Geeta** (Poetry) (Potana)
2. **Soundarya Lahari** (Poetry) (Sankaracharya)
3. **Bhagavatam** (Poetry) (Vyasa)
4. **Samparayam** (Poetry) (Suprasanna)
5. **The Tree of Fire** (Poetry) (Anumandla Bhoomaiah)
6. **The Pool of Blood** (Novel) (Ampasayya Naveen)
7. **The Poems of Kuppam** (Poetry) (Seeta Ram)
8. **The Broken Grammar** (Poetry) (T.W. Sudhakar)
9. **We need a language** (Poetry) (T.W. Sudhakar)
10. **This is No Streaking** (Stories) (K.K. Menon)
11. **The Voice of Telangana** (Poetry) (Madiraju Ranga Rao)
12. **Satarupa** (Poetry) (A.K. Khanna)
13. **Fire & Ice** (Poetry) (Rama Chandramouli)
14. హిందీ నుంచి తెలుగులోకి – మధుశాల (హరివంశరాయ్ బచ్చన్)

**శతకాలు (Poetry) :**

1. కుయ్యోమొర్రో శతకం
2. భైరవ శతకం
3. కాయగూర శతకం
4. అయ్యబాబోయ్ శతకం
5. శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం

**త్వరలో (Poetry) :**

1. దైవమార్గం (మహమ్మదీయ మతం) (Poetry)
2. సెలయేరు (Master Poems - English to Telugu)
3. ఎమిలి డికెన్‌సన్ కవిత్వం (తెలుగులో)
4. సౌగంధిక (కవిత్వం)
5. ఎండా–వానా (కవిత్వం)
6. ప్రేమ కురిసిన వేళలో... (కవిత్వం)
7. పిల్లనగ్రోవి పిలుపు (కవిత్వం)



Duvvuri Rami Reddy



Omar Khayyam

# THE TAVERN

తెలుగుందోటల పచ్చనీళ్ల ననురక్తిం బానశాల ప్రతి
ష్ఠలు గావించి ఖయాము కావ్యరస భాండంబుల్, గులాబీలు, బు
ల్బులి పిట్టల్, మధుపాన పాత్రికలు సొంపుల్ గొల్పు సాఖియు, భూ
తల నాకం బొనరింప నిల్పి రసికాంధ్ర ప్రీతి గావించితిన్

దువ్వూరి రామిరెడ్డి (10-08-1934)

In the green meadows of Telugu gardens I established 'The Tavern's stand
High and stocked them full in the casks with the poetry wine of Khayyam Brand
and Roses, bulbul- nightingales, goblets and glasses and the lovely grand
Maiden Saki in her best charms to make this earth a paradise in Telugu land.

Dr. Lanka Siva Rama Prasad (06-06-2016)

World Literature Series - 31

## దువ్వూరి రామిరెడ్డి గారి "పానశాల"కు స్వేచ్ఛానువాదం

(LIMITED CIRCULATION ONLY)

Dr. Lanka Siva Rama Prasad